# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 16, డిసెంబర్ 2024 | 16 పేజీలు




## బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో లేను



**పార్టీ పగ్గాలు అప్పగిస్తారనేది ఊహాగానాలే**

**అధ్యక్ష పదవిపై హైకమాండ్ నిర్ణయమే ఫైనల్**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

కరీంనగర్, ప్రభాతవార్త: బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులోనే తాను లేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు.దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పార్టీ నాయకత్వం తనకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా పెద్ద బాధ్యతలను అప్పగించిందన్నారు.

2లో...

# కల్తీ కల్లోలం

**ప్రజల ఆరోగ్యానికి కల్తీ ముప్పు**

**పర్యవేక్షణ కొరవడింది**

**నిఘా కరువైంది**

కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త: దొరికితే దొంగ.. దొరకకపోతే వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతోంది. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదనే ధ్యేయంగా కొందరు కల్తీ వ్యాపారాలను కరీంనగర్ జిల్లాలో కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. డబ్బులు సంపాదించేందుకు అనేక అక్రమ మార్గాలు ఏర్పాటుచుకుంటున్నారు అందులో కొందరు కల్తీ మార్గాలను అన్వేషిస్తున్నారు. అందులో భాగంగానే నిత్యావసర వస్తువుల నుంచి మొదలు తినే ఆహారం వరకు కల్తీ చేస్తూ డబ్బు సంపాదనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. వారిని అడ్డుకునే వారే కరువయ్యారు.. పర్యవేక్షణ కొరవడి యథేచ్ఛగా మార్కెట్ లో కల్తీ జోరు కొనసాగుతోంది.

2లో..




# ఎస్సారెస్పీ సాగునీటి కోసం రైతుల ఎదురుచూపులు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌లో అతివృష్టి, అనావృష్టిల వల్ల కొంత మేరకు వరిధాన్యం దిగుబడులు తగ్గిన, రైతన్నలకు వరి పంటలు చేతికి వచ్చి, ప్రభుత్వం పరంగా, ప్రైవేట్ పరంగా ధాన్యం అమ్మకాలు చివరి అంకానికి చేరుకున్నాయి.

ఇప్పుడు వేసంగి పంటలు వాతవారణ మార్పుల వల్ల గట్టిగానే పండుతాయని, దిగుబడి అధికంగా వస్తుందని, రైతులు ఎక్కడ కూడా గుంట భూమి వదిలిపెట్టకుండా వరి నాట్లు వేస్తారు. రబీ సీజన్ ప్రారంభం కావడంతో, రైతులు ఇప్పటికే వ్యవసాయ పంపుసెట్ల వద్ద వరినార్లు పోసారు. ఎక్కువ విస్తీర్ణం చెరువులు, కుంటలు, ఎస్సారెస్పీ కాలువల ద్వారా పంట పొలాలకు సాగునీరు అందుతుంది. ఈ రబీ సీజన్‌లో రైతులు దొడ్డు రకం వరిధాన్యంతో పాటు సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ వస్తుండడంతో, సన్నవరి వంగడాలపై రైతులు దృష్టి సారిస్తున్నారు.



2లో..








2లో..

### అయ్యో బాబోయ్
## సర్కారు దవాఖానా

**ఆదివారం రోజున డాక్టర్ లేడు, సిబ్బంది లేరని బాధితుల ఆవేదన**

**జీపీ పారిశ్శుద్ధ కార్మికునికి అందని వైద్య సాయం**

చిగురుమామిడి, ప్రభాతవార్త: చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంటే అయ్యో బాబోయ్ సర్కారు దవాఖానా అని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమయం పాటించని డాక్టర్, సిబ్బంది లేరని పలువురు చికిత్స నిమిత్తం వచ్చి భంగపడ్డారు. ఆదివారం రోజున ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం ఒంటి గంట వరకు వైద్య సేవల్ని అందించాల్సిన డాక్టర్, సిబ్బంది విధులకు హాజరు కాకపోవడం బాధాకరం. స్థానిక గ్రామపంచాయితీలో పనిచేస్తున్న పారిశ్యుద్ధ కార్మికుడు గడిపె మల్లేశంకు కుక్క కరిచిందని, వైద్యం గురించి హాస్పిటల్‌కు వస్తే ఎవ్వరు లేకపోవడంతో హుస్నాబాద్ ప్రభుత్వ హాస్పిటల్‌కు వెళ్ళి చికిత్స చేయించుకున్నట్లు ప్రభాతవార్తతో తెలిపారు.

# కల్తీ కల్లోలం

మొదటి పేజీ తురువాయి..

**కల్తీ వ్యాపారం:**

నిత్యావసర వస్తువులలో కల్తీ పదార్థాలను కలిపి చలామణీ చేయడం నేరం.. అయినప్పటికీ కల్తీ వ్యాపారం చేస్తున్నవారు యదేచ్ఛగా అక్రమ రవాణా చేస్తుండటం కరీంనగర్ జిల్లాలో చర్చ నియాంశంగా కొనసాగుతోంది.. ఈ కల్తీ వలన కొన్నిసార్లు ప్రాణాలకు ప్రమాదం కూడా వాటిల్లుతోంది... ఆహార కల్తీ విపణిలో ఏ వస్తువుకు ఎక్కువగా డిమాండ్ ఉంటుందో, ఏ వస్తువుకు ధర ఎక్కువగా ఉంటుందో, ఆ వస్తువు కల్తీ అవడానికి అవకాశాలెక్కువ ఉన్నట్లు తెలుస్తోంది .. నూనె, పాలు, నెయ్యి, కారం, పప్పు దినుసులను ఎక్కువగా కల్తీ చేస్తున్నారు. ప్రమాదకరమైన రంగుకలిపి మరి అమ్ముతుండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

**విచ్చలవిడిగా హోటళ్ళు:**

జిల్లాలో ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా హోటళ్ళు,రెస్టారెంట్లు, దాబాలు,ఫుడ్ కోర్టులు నెలకొల్పుతున్నారు.. జిల్లా వ్యాప్తంగా 1000 పైచిలుకు పైగా హోటళ్ళు ఉండటం విశేషం... అందులో సగం కంటే ఎక్కువ వాటిలో నియమ నిబంధనలు పాటించకుండా ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. అయినప్పటికీ ప్రజల్లో మార్పు రావడం లేదు.. అదేవిధంగా అధికారుల పర్యవేక్షణ కొరవడి యదేచ్ఛగా కల్తీ ఆహార పదార్థాల అమ్మకాలు జరుగుతున్నాయి అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..జిల్లాలో ఆశించిన స్థాయిలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు కూడా నిర్వహించడం లేదు అనే ఆరోపణలు లేకపోలేదు.

**కల్తీతో అనారోగ్య సమస్యలు:**

కల్తీ ఆహారాలతో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోంది.కల్తీ ఆహారం,వస్తువుల కారణంగా మధుమేహం, అధిక రక్తపోటు వంటి అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి.. జీర్ణకోశ సమస్యలు,క్యాన్సర్,వాంతులు,విరేచనాలు,జ్వరం వంటి ప్రమాదకర జబ్బులకు కూడా దారితీస్తుంది. రోడ్డు పక్కన ఆహారాలను సాధ్యమైనంత వరకూ తినకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు... అయినప్పటికీ కరీంనగర్ జిల్లాలో విచ్చలవిడిగా కల్తీ ఆహార పదార్థాలను



ప్రజలు తింటూ అనారోగ్యాల బారిన పడుతున్నారు.ఈ మధ్య కాలంలోనే కరీంనగర్ లో ఓ వ్యక్తి పాలను కల్తీ చేయడంతో, ఆ పాలు తాగిన ఇద్దరు వ్యక్తులకు పక్షవాతం వచ్చినట్లు సమాచారం.అధికారులు ఇప్పటికైనా స్పందించి కల్తీని అడ్డుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజల్లో అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని డాక్టర్లు చెబుతున్నారు.

**తనిఖీలు నామమాత్రమే:**

నిత్యవసర వస్తువులు,ఆహార పదార్థాల్లో ఉన్న కల్తీని గుర్తించాల్సిన కరీంనగర్ జిల్లా ఆహార భద్రత అధికారులు(ఎఫ్.ఎస్.ఓ) కేవలం నామమాత్రం తనిఖీలకే పరిమితం అవుతుండటంతో కల్తీ కల్లోలం రోజురోజుకీ జిల్లాలో పెరిగిపోయింది.తరచూ తనిఖీలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ అడపాదడపా తనిఖీలు చేస్తూ అధికారులు చేతులు దులుపుకుంటున్నట్లు స్పష్టం అవుతోంది..కల్తీ ఆహార పదార్థాల విక్రయాలపై అధికారులు తరచు తనిఖీలు చేపట్టి,పరీక్షల కోసం ల్యాబ్ కి పంపించాలి..అవి కల్తీవని తేలితే నిర్వాహకులపై కేసులు నమోదు చేయాల్సి ఉంటుంది..కానీ కరీంనగర్ జిల్లాలో ఇవేక్కడా పూర్తి స్థాయిలో అమలు కావడంలేదు.

# ఎస్సారెస్పీ సాగునీటి కోసం.. రైతుల ఎదురుచూపులు





మొదటి పేజీ తురువాయి..

అన్ని బాగానే ఉన్నాయి. చేప.. తలాప్‌కు నీరు ఉంచుకుని, దూపకేడ్చినట్లు తెలంగాణ రైతులకు ఎస్సారెస్పి, ఎల్ఎండి డ్యాంల ద్వారా కాకతీయ కెనల్ వదిలితే, సుమారు 3లక్షల 86వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ రబీ పంటలకు భూములు సాగుచేయడానికి రైతులు ఎదురుచూస్తున్నారు. ఒక్క కరీంనగర్ పాత జిల్లా పరిధిలోనే లక్ష ఎకరాల పై చిలుకు భూములు కాకతీయ కెనాల్ కాలువ ద్వారా ప్రతియేట సాగుచేయబడుతుండడంతో, రైతులు దుక్కులు దున్ని నార్లు పోసుకోవడానికి సాగునీరు కోసం ఎదురుచూస్తున్నారు. ఎప్పుడెప్పుడ అని, నీటి సంఘాల నేతలను ప్రశ్నిస్తున్నారు. నిత్యం హుజురాబాద్ ఎస్సారెస్పి కెనాల్ కార్యాలయంలో నీటి పారుదల శాఖ అధికారులను ఎంతో మంది రైతులు ఫోన్‌లు చేసి అడుగుతున్నారు. ఇంత వరకు ప్రభుత్వం నుండి గానీ, ఎస్సారెస్పి అధికారుల నుండి గానీ, రైతులకు భరోసా కల్గించే సమాధానం లేకపోవడంతో, రైతన్నలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రతియేట వేసంగి పంటల కోసం, ఎస్సారెస్పి నుండి కరీంనగర్ ఎల్ఎండికి నీటిని విడుదల చేసి, ఎల్ఎండి నుండి ప్రతి యేట డిసెంబర్ 20వ తేదిన వరి సాగు కోసం, వరంగల్ లాంటి పట్టణాలలో తాగునీటి కోసం, పశుపక్షాదులకు తాగునీటి కోసం, నీటిని విడుదల చేసి, విడుతల వారిగా నీటి సరఫరాను మధ్య మధ్యలో నిలుపుదల చేసి, ఏ ప్రిల్ 10వ తేది వరకు ప్రభుత్వం రైతులకు సాగునీరు విడుదల చేసే అనావాయితీ ఉంది. మొన్న గడిచిపోయిన ఖరీఫ్ సీజన్‌లో అతివృష్టి, అనావృష్టిల వల్ల వర్షాలు ఆలస్యంగా పడడంతో, కాకతీయ కాలువ ఆయకట్టు భూములలో కేవలం 60శాతం నుండి 70శాతం వరకు మాత్రమే భూములు సాగుచేసి, వరినాట్లు వేయగా, వరికి తెగుళ్లు సోకి అనేక చోట్ల దుంపలు పోయి, రైతులు ఆశించినంత దిగుబడి రాలేదని, రైతులు వాపోతున్నారు. వేసంగి పంట ప్రకృతి సమాపాలల్లో ఉండి, మంచి వాతవారణంలో తెగుళ్ల బారిన పడకుండా అధిక దిగుబడి వస్తుందన్న ఆశతో, రైతులు బిక్కు బిక్కుమంటూ ఆశల పల్లకిలో ఊరేగుతున్నారు. పాత కరీంనగర్, పాత వరంగల్, నల్గొండ, సూర్యపేట ప్రాంతం, ఖమ్మం జిల్లాలో సగభాగం ప్రాంతాలలో మూడు లక్షల 86వేల ఎకరాలలో ప్రతి యేట వేసంగి వరినాట్లు పడుతాయని అధికారులు పేర్కొంటున్నారు. కరీంనగర్ లోయర్ మానేర్ డ్యాం నుండి కాకతీయ కెనాల్ ద్వారా వరంగల్ జిల్లాకు వెళ్లే కెనాల్ వెంట లక్ష ఎకరాల పై చిలుకే ఎస్సారెస్పి నీరు ద్వారా సాగవుతుందని రైతులు అంటున్నారు. కరీంనగర్, తిమ్మాపూర్, మానకొండూర్, శంకరపట్నం, సైదాపూర్, హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ ప్రాంతాల మీదుగా వరంగల్ జిల్లా పర్కాల వైపుగా కాకతీయ కెనాల్ పారకం సాగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాకతీయ కెనాల్‌కు ఎగువ భాగాన ఉన్న సైదాపూర్ మండలం వెన్నంపల్లి, సోమరం, బూడిదపల్లి, ఎక్లాస్‌పూర్, లస్మన్నపల్లి, ఎస్‌కె పల్లి గ్రామాలకు సాగునీరు, తాగునీరు కోసం, ఆ ప్రాంత రైతులు ఇప్పటి నుండే రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. కరీంనగర్ ఎల్ఎండి నుండి వరంగల్ వరకు కాకతీయ కెనాల్ కాలువలో అక్కడక్కడ ప్రభుత్వం కొద్ది నెలల క్రితమే మరమ్మత్తు పనులు పూర్తి చేసింది. ఎప్పటి మాదిరగానే డిసెంబర్ 20వ తారీఖు లోపు కెనాల్ ద్వారా సాగునీరు విడుదల చేసి, ఏప్రిల్ 10వ తారీఖు వరకు రైతులకు సాగునీరు అందిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగానే రైతు పక్షపాత ప్రభుత్వమని నెత్తిన ఎత్తుకుంటామని రైతులు తేగేసి చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధేశాల మేరకు ఈ వేసంగిలో దొడ్డు రకాల కంటే.. సీడ్ కంపెనీల విత్తనాల కంటే.. సాంబమశూరి, జై శ్రీరాం, ఆర్ఎన్ఆర్‌లాంటి సన్నరకాల వరిధాన్యానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నామని, ప్రభుత్వం రైతులకు క్వింటాల్‌కు 500 బోనస్ ఇస్తున్నదని, దీనితో మాకేంతో ఆర్థికంగా బలం చేకూరుతుందని రైతులు వాపోతున్నారు. డిసెంబర్ 20లోపు కెనాల్ ద్వారా నీరు విడుదల చేయకపోతే నాట్లు ఆలస్యం అయితాయని, అప్పటికి ఏప్రిల్ నెలలో ఆకాల వడగళ్ల వర్షాల వల్ల ప్రతియేట రైతులు నష్టపోతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఆలస్యం వల్ల జరగబోయే నష్టాలను అంచనాలు వేసి, రైతుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని, తక్షణమే ఎస్సారెస్పి కెనాల్ ద్వారా సాగునీరు విడుదల చేయాలని కరీంనగర్ జిల్లా రైతులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో లేను

మొదటి పేజీ తురువాయి..




ఆ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించేందుకు తాను చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నానని చెప్పారు. తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగిస్తారని వస్తున్న వార్తలు, జరుగుతున్న ప్రచారమంతా ఊహాగానాలేనని కొట్టిపారేశారు. పార్టీ నాయకత్వం అసలు రాష్ట్ర అధ్యక్ష పదవిపై ద్రుష్టి సారించనేలేదని స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్ష నియామకం విషయంలో బీజేపీ అధిష్టానం తీసుకునే నిర్ణయమే ఫైనల్ అని, అందరూ దానికి కట్టుబడి ఉండాలని కోరారు.ఆదివారం కరీంనగర్ లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు... భారతీయ జనతా పార్టీలో పోలింగ్ అధ్యక్షుడి నుండి జాతీయ అధ్యక్ష నియామకం వరకు సమిష్టి నిర్ణయాల మేరకే జరుగుతాయన్నారు. ప్రస్తుతం సంస్థాగత ఎన్నికలు జరుగుతున్నాయనీ తెలిపారు..ఇంకా జిల్లా, రాష్ట్ర అధ్యక్ష నియామకాల అంశమే చర్చకు రాలేదన్నారు.. నాపై అభిమానంతో కొందరు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. పార్టీ నాయకత్వం నాకు హోంశాఖ సహాయ మంత్రిగా పెద్ద బాధ్యతలు అప్పగించిందన్నారు. ఆ బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వర్తించి న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నని స్పష్టం చేశారు.అంతే తప్ప నేను రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులోనే లేననీ,జరుగుతున్న ప్రచారమంతా ఊహగానాలే అని కొట్టి పారేశారు. మీడియా ఇలాంటి వార్తలు రాయడంవల్ల కొందరు కావాలనే నాకు వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు..అసలు నేను అధ్యక్ష రేసులోనే లేను, హైకమాండ్ ఆ నిర్ణయం కూడా తీసుకోలేదన్నారు..దయచేసి మీడియా, సోషల్ మీడియా మిత్రులకు చేతులు జోడించి విజ...ప్తి చేస్తున్నా...ఇలాంటి కథనాలతో పార్టీకి నష్టం జరిగే ప్రమాదముందని గుర్తు చేశారు..అట్లాగే వ్యక్తిగతంగా తనకి కూడా నష్టం జరిగే అవకాశముందని,దయచేసి ఇకపై అలాంటి కథనాలు రాయెుద్దని కోరుతున్నని తెలిపారు..రాష్ట్ర అధ్యక్ష నియామకం విషయంలో బీజేపీ హైకమాండ్ తీసుకునే నిర్ణయమే ఫైనల్ అని,ప్రతి ఒక్కరూ హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని కోరుతున్నానని ఆయన తెలియజేశారు.

# అయ్యో బాబోయ్ సర్కారు దవాఖానా

మొదటి పేజీ తురువాయి..

ఇక మరో ఇద్దరు ఇందర్తి గ్రామానికి చెందిన లోకిని సమ్మయ్య తన కొడుకుకు కుక్క కాటుకు సంబంధించి అయిదవ ఇంజక్షన్ వేయించుకోవటానికి వస్తే ఎవరు లేరని తిరిగి వెళ్లిపోయారు. మరో బాధితుడు లంబాడిపల్లి గ్రామానికి చెందిన సందెబోయిన కొమురయ్య గాయానికి టీటీ ఇంజక్షన్ కోసం వచ్చి డాక్టర్ కోసం చాలా సేపు ఎదిరి చూసి వెళ్ళిపోయినట్లు తెలిసింది. మరో గ్రామానికి చెందిన ఓ అమ్మాయి కోతి కరిచిందని వైద్యం కోసం హుస్నాబాద్ హాస్పిటల్‌కు వెళ్ళినట్లు తెలిసింది. ఇలా ఆదివారం రోజున వైద్య సేవల్ని అందించాల్సిన డాక్టర్, సిబ్బంది లేకపోవడం వలన చాలా మంది వెనుదిరిగి పోయారు. వేలాది రూపాయల వేతనాలు తీసుకుంటూ వైద్య సేవల్ని అందించి, సమయం ప్రకారం విధులకు హాజరు కావల్సిన వారు గైర్హాజర్ అయితే, వారిపై చర్యలు తీసుకునేదెవరు ? అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒక జీపీ పారిశ్యుద్ధ విధుల్లో భాగంగా కుక్క కరిస్తే కనీసం చికిత్స అందించని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అసలు ఉన్నట్లా ? లేనట్లా అని ఇతర గ్రామాలకు చెందిన జీపీ పారిశ్యుద్ధ కార్మికులు ప్రశ్నిస్తున్నారు. గతంలో మండలంలోని అన్ని గ్రామాల పంచాయితీ పారిశ్యుద్ధ కార్మికులకు ఉచిత వైద్య సేవల్ని అందిస్తామని పేపర్లలో ప్రచారం మాత్రమే చేశారని అప్పటి నుండి ఉప్పటి వరకు పంచాయితీ పారిశ్యుద్ధ కార్మికులకు ఎటువంటి ఉచిత వైద్య సేవలు అందించడం లేదని సదరు పంచాయితీ పారిశ్యుద్ధ కార్మికులు ప్రభాతవార్తతో ఆరోపిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం రోజున గైర్హాజర్ అయిన డాక్టర్, సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.








# వ్యవసాయంను పండగలా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ రాష్ట్రంలో వ్యవసాయంను పండగలా మార్చిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఆదివారం మార్కెట్ పాలక వర్గం ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణా రావు సమోంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గంచే మార్కెట్ రీజనల్ డైరెక్టర్ పద్మావతి ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి, పాలక వర్గం సభ్యులు ఆళ్ల సుమన్ రెడ్డి (పొత్కపల్లి సింగల్ విండో చైర్మన్), కొమ్ము కర్ణాకర్ (గౌరెడ్డిపేట), సోమ చంద్రయ్య (రాగినేడు), మాడగోని శ్రీనివాస్ గౌడ్ (గుర్రాంపల్లి), కొలిపాక కనకయ్య (కనగర్తి), వేగోళపు పెద్ద రాజేశం (తుర్కల మద్దికుంట), పిట్టల కొమురయ్య (పిట్టల ఎల్లయ్య కనగర్తి), గౌస్ మియా (అందుగులపల్లి), గోపతి సదానందం (ఓదెల), కొల్లూరి రాంచంద్రం (కొలనూర్), తిప్పారపు ప్రభాకర్ (గూడెం), సరోత్తం రెడ్డి (పెద్ద బొంకూర్), ఎడ్ల మహేందర్ (పెద్దపల్లి)లచే ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో రైతులు అరిగోస పడ్డారని, ధాన్యం కోతల పేరుతో రైతుల సొమ్మును దోచుకున్నారని అన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఎలాంటి కోతలు లేకుండా మద్దతు ధరకు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేశామని, సన్నవడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లిస్తున్నామని, యాసంగిలో కూడా సన్నవడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తామని, రైతులు ధైర్యంగా ఉండాలని సూచించారు. మరో వారంలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మార్కెట్‌లో సౌకర్యాలు మరింత మెరుగు పరిచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ పాలక వర్గంకు శుభాకాంక్షలు తెలిపి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, ఉన్నత శ్రేణి మార్కెట్ కార్యదర్శి పృథ్వీరాజ్, మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాష్ రావు, తిరుపతి రెడ్డి, విండో చైర్మన్లు నర్సింహ రెడ్డి, చింతపండు సంపత్, నాయకులు గోపగాని సారయ్య గౌడ్, నూగిల్ల మల్లయ్య, బండారి రాంమూర్తి, జడల సురేందర్, మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బూతగడ్డ సంపత్, నాయకులు, కార్యకర్తలు, మహిళలున్నారు.

## మంటల్లో తగలబడిపోతున్న ప్రైవేట్ స్కూల్ బస్సు

**- పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు.. కేసు నమోదు**



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ కాలనీలో నిర్వహిస్తున్న మాంటిసోరి విద్యాసంస్థలకు సంబంధించిన నాలుగు స్కూల్ బస్సులు, పాఠశాల మైదానం ఆవరణలో ఆదివారం కావడంతో, పార్కింగ్ చేసి ఉన్నాయి. ప్రమాదవశాత్తు మిట్టమధ్యాహ్నాం 2.46 నిమిషాల ప్రాంతంలో వ్యాన్ నెంబర్ ఎపి 15 టిఏ 4921 గల స్కూల్ బస్సు నుండి ఒక్కసారిగా పొగలు, మంటలు రావడంతో ఇరుగుపొరుగు వారు సమాచారం అందించడంతో, తాము వెంటనే ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేసామని, సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది మంటలు అదుపుచేసినప్పటికి అప్పటికే వ్యాన్ మంటల్లో తగలబడి పోయినట్లు పాఠశాల నిర్వహకులు తెలిపారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి, విచారణ చేపట్టాలని మాంటిసోరి పాఠశాల ప్రిన్సిపల్, హుజురాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసారు. కొద్ది నెలల క్రితమే స్కూల్ బస్సును వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌చే అన్ని పత్రాలు పరిశీలించి, బండి కండిషన్‌ను దృవీకరించారని, ప్రమాదవశాత్తు జరిగిన ఈ సంఘటనపై విచారణ జరిపించాలని పాఠశాల యాజమాన్యం ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో, పెద్ద ప్రమాదమే తప్పిందని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సిఐ జి తిరుమల్ గౌడ్ తెలిపారు.

## నేటితరం మహిళలకు చాకలి ఐలమ్మ స్ఫూర్తి

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

ప్రభాతవార్త, కొడిమ్యాల:

నేటితరం మహిళలకు చాకలి ఐలమ్మ స్ఫూర్తి దాయకంగా నిలిచిందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఆదివారం కొడిమ్యాల మండల కేంద్రంలో లోని అంగడి బజార్ ప్రాంతంలో కులస్థుల అధ్వర్యంలో నిర్మించిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో వెట్టి చాకిరిపై పోరాడిన చాకలి ఐలమ్మ పోరాట ప్రతిభ గొప్పదని కొనియాడారు. మహిళలోకం చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. చాకలి ఐలమ్మ పోరాటాలను దృష్టిలో ఉంచుకొని హైదరాబాదులోని ప్రతిష్టాత్మకమైన మహిళా విశ్వవిద్యాలయానికి ఐలమ్మ పేరు పెట్టినట్లు తెలిపారు. అంతకుముందు తిర్మల పూర్ గ్రామంలో 20 లక్షల నిధులతో నిర్మించనున్న పల్లే దవాఖానకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఏఎంసీ చైర్మన్ కోత్తురి మహేష్, చైర్మన్ రవీందర్ రెడ్డి నాయకుల ముత్యం శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి పట్టివేత

కరీంనగర్ క్రైమ్,ప్రభాత వార్త:



కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు ఒక కిలో 655 గ్రాముల గంజాయిని, నగరంలోని అశోక్ నగర్ లో ఆదివారం పట్టుకున్నట్లు తెలిపారు.. వన్ టౌన్ సిఐ బిల్లా కోటేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం...బీహార్ రాష్ట్రానికి చెందిన నీరజ్ కుమార్ ప్రస్తుతం అశోక్ నగర్ లో నివాసం ఉంటూ కూలీ పని చేసుకొని జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ఎనిమిది నెలల క్రితం కరీంనగర్ కు కూలీ పని చేసుకొని డబ్బులు సంపాదించడానికి వచ్చి ,ఐదు నెలల క్రితం ఇతని స్వగ్రామం సుర్జాపూర్ వెళ్లి పోయాడన్నారు. అక్కడ చాలా మంది నిషేదిత గంజాయిని అమ్ముచుండగా ఇతను గంజాయి త్రాగుటకు అలవాటు పడి, గంజాయి అమ్మి అధిక లాభం సంపాదించాలని స్వగ్రామములో గంజాయి కొనుక్కొని కరీంనగర్ లో అమ్మాలని నిర్ణయించుకున్నాడని తెలిపారు. అదే క్రమములో 15 రోజుల క్రితం స్వగ్రామములో రెండు వేల రూపాయలకు రెండు కిలోల గంజాయిని కొని ట్రైన్ లో కరీంనగర్ తీసుకు వచ్చాడన్నారు..అప్పటినుండి అందులో నుండి కొంత గంజాయిని త్రాగటానికి వాడుకొని మిగిలిన గంజాయిని ఎవరికైన అమ్ముదామని బైపాస్ వైపు పాలిథిన్ కవర్ లో గంజాయిని తీసుకొని వెళుతుండగా అక్కడ గౌరిశెట్టి కాంప్లెక్స్ దగ్గరలో పోలీస్ వాహనాన్ని చూసి పారిపోదామని ప్రయత్నించగా పోలీసులు పట్టుకొని సదరు నిందితుని నుండి గంజాయి,సెల్ ఫోన్ స్వాధీనపర్చుకుని కోర్ట్ లో హాజరు పాలించినట్లు సిఐ తెలిపారు..

## దత్త జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జ్యోతి లక్ష్మణ్ పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త,:

శ్రీ దత్తాత్రేయ జయంతి సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ గారు అనంతరం ఆలయ అర్చకులు మేడిపల్లి శ్రీనివాస్ శర్మ తీర్థ ప్రసాదం అందజేసి పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు సత్కరించారు.



## నేరాలు-దారుణాలు

## తేనెటీగల దాడిలో పలువురికి గాయాలు

చందుర్తి,డిసెంబర్15: ప్రభాతవార్త :





మండలం మర్రిగడ్డ గ్రామంలో మల్లికార్జున స్వామి ఆలయంలో మొక్కులు చెల్లించేందుకు వచ్చిన భక్తులపై ఆదివారం తేనెటీగల దాడి చేయడంతో దాదాపు పదిమందికి పైగా గాయపడి ఆస్పత్రిలో చేరారు.మర్రిగడ్డ గ్రామ శివారులోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో బోనం మొక్కు చెల్లించేందుకు ఆలయ పరిసరాల్లోని గిరిక తాడి చెట్ల వద్ద బోనం వండేందుకు పొయ్యి వెలిగించకగా పొగతో గిరిక తాడి చెట్లపై ఉన్న తేనెటీగలు ఒక్కసారిగా లేచి అక్కడ ఉన్న భక్తులపై దాడి చేశాయి.మర్రిగడ్డ గ్రామానికి చెందిన మల్యాల అంజయ్య, భైరగోని ఎల్లయ్య, మల్యాల రాజవ్వ, కత్తి లస్మవ్వ, మల్యాల లక్ష్మి,స్రవంతి తో పాటు మరో ఐదుగురురిపై దాడి చేయగా బాధితులను చికిత్స నిమిత్తం వేములవాడ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

## అప్పుడే పుట్టి అనంతలోకాలకు

**-కట్లకుంటలో నవజాత మగ శిశువు మృతదేహం లభ్యం**

మేడిపల్లి, ప్రభాతవార్త

మండలంలోని కట్లకుంట గ్రామ శివారు అప్పుడే పుట్టిన నవజాత శిశువును బావిలో పడేసిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం కట్లకుంట గ్రామ శివారులోనని వ్యవసాయ బావిలో అప్పుడే పుట్టిన నవజాత మగ శిశువు కనిపించడంతో స్థానికుల అందించిన సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్నాడు. నవజాత శిశువు మృతదేహాన్ని వెలికి తీసి జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ శిశువును బావిలో పడేసిన వారి ఆచూకీ కోసం అన్ని కోణాల్లో ఎస్సై శ్యామ్‌రాజ్ దర్యాప్తు చేస్తూ ఈ ఘటనకు పాల్పడిన వారిని త్వరితగత గుర్తించి శిక్ష పడేలా చూస్తానని తెలిపారు.

## వాహనం అదుపు తప్పి పొలంలో పడి యువకుడు మృతి

కొనరావుపేట, ప్రభాతవార్త.



వాహనం అదుపు తప్పి పొలంలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన కొనరావుపేట మండలం నిజామాబాద్ శివారులో ఆదివారం చోటు చేసుకుంది. కొనరావు పేట మండలం శివం గలపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్‌గా కొనసాగుతున్న బెజగం అనిల్ (35) తన ద్విచక్ర వాహనంపై శనివారం రాత్రి కనగర్తికి వెళ్తుండగా, నిజామాబాద్ గ్రామ శివారులోని ఎల్లమ్మ టెంపు సమీపంలోని మూలమలుపు వద్ద వాహనం అదుపు తప్పి దుర్గం చిరంజీవి అనే రైతు పొలంలో పడిపోయి మృతి చెందాడు. రైతు దుర్గం చిరంజీవి ఆదివారం ఉదయం పొలం దున్నేందుకు రాగా అనిల్, ద్విచక్ర వాహనం బురదలో పడి ఉండటాన్ని గమనించిన స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య పూజ, కుమారుడు మదన్, తల్లి దేవవ్వలు ఉన్నారు. తండ్రి దేవయ్య గతంలో అనారోగ్యంతో మృతి చెందాడు. ఇప్పుడు కుమారుడు చనిపోవడంతో ఆ కుటుంబంలో రోధనలు మిన్నంటాయి. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ నాయకుడు అంబటి శేఖర్ కోరారు.

## కనుకుల మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి మృతి

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

సుల్తానాబాద్ మండలంలోని కనుకుల గ్రామ మాజీ సర్పంచ్ కసిరెడ్డి నారాయణ రెడ్డి గుండెపోటుతో మరణించారు. నారాయణ రెడ్డి కనుకుల గ్రామ సర్పంచిగా 1976 నుండి 1986 సంవత్సరం వరకు పది సంవత్సరాలు రెండు పర్యాయాలుగా గ్రామానికి చాలా సేవలందించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని స్వర్గలోక ప్రాప్తి పొందాలని కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. ఆయన మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులు

# ఘనంగా ముగిసిన సామూహిక గురుచరిత్ర పారాయణ మహాయజ్ఞం

## -కనుల పండువగా రథోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసాయిరామ ఆలయంలో దత్త జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన సామూహిక గురు చరిత్ర పారాయణ మహాయజ్ఞం ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో లక్ష్మీ సమేత దత్తాత్రేయ స్వామి చరప్రతిష్ఠ, పూర్ణాహుతి, మండప ఉదా ్వసన, స్థాపిత కలశములచే దత్తాత్రేయ స్వామికి అభిషేకం, పారాయణం చేసిన భక్తులకు పారాయణం చేసిన గ్రంథం, స్థాపతం కలశ కొబ్బరికాయ వితరణ, గురుస్థాన్లో గల సాయినాథునికి భక్తులచే పాలాభిషేకం, సాయంత్రం నాలుగు గంటలకు సాయినాథుని, దత్తాత్రేయ స్వామి వారి రథోత్సవం కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఇట్టి రథోత్సవంలో సాయంత్రం 4గంటలకు దేవాలయం నుండి బయలుదేరి కొత్త బస్టాండ్, ప్రసాద్ సెలెక్షన్ రోడ్డు, కూరగాయల మార్కెట్, జవహార్‌రోడ్, వెంకటేశ్వరస్వామి దేవాలయం, గాంధీరోడ్, కార్గిల్ చౌక్, లక్ష్మీ థియేటర్, ఝాన్సీ రోడ్, కొత్త బస్టాండ్ మీదుగా తిరిగి దేవాలయం వరకు రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కాంతారెడ్డి, ఆలయ అర్చకులు రమేష్‌శర్మ, వినయ్‌శర్మలతో పాటూ భక్తులకు పాల్గొన్నారు.

## కనుల పండువగా శ్రీఅయ్యప్పస్వామి పడిపూజ

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణ శివారులోని జువ్వాడి భవన్‌లో శ్రీఅయ్యప్పస్వామి మహా పడిపూజ మహోత్సవం ఆదివారం కనుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు బ్రహ్మన్నగారి శంకర్‌శర్మ వైదిక నిర్వాహణలో పడిపూజ చేపట్టారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో గణపతి, సుబ్రహ్మణ్య, శ్రీఅయ్యప్పస్వామి ఉత్సమూర్తులకు పంచామృతాభిషేకాలు, అభిషేకార్చనలు చేపట్టారు. మండప ఆవరణలో చేపట్టిన పడిపూజ భక్తులు, అయ్యప్పస్వాముల నామస్మరణతో మారుమ్రోగింది. జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావులు అయ్యప్పస్వామికి అభిషేకార్చనలు చేపట్టి, పడి పూజల్లో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ పడిపూజ మహోత్సవంలో జగిత్యాల ఎమెల్యే సంజయ్‌కుమార్, ఎమెల్సీ జీవన్‌రెడ్డిలు పాల్గొనగా వారిని జువ్వాడి బ్రదర్స్ ఘనంగా సన్మానించారు. అనంతరం స్వాములు నిర్వహించిన పేటతుల్లి ఆటలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, మండలాధ్యక్షుడు కొంతం రాజం, మున్సిపల్



చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, మార్కెట్ కమిటీ చైర్మెన్ పన్నాల అంజిరెడ్డితో పాటూ పెద్ద సంఖ్యలో గురుస్వాములు, స్వాములు, భక్తులు, పలు వార్డుల కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా దొంగ మల్లన్న జాతర

భీమారం, ప్రభాతవార్త



మండలంలోని రాగోజీపేట్ గ్రామంలో శ్రీదొంగ మల్లన్నస్వామి జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకలకు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరుకాగా ఆలయ అర్చకులు డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి స్వయంగా ఎమెల్యే బోనం సమర్పించి మొకు ్కలు తీర్చుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లన్న స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్షలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రూప్ -2పరీక్షలు కోరుట్ల ప్రశాంతంగా జరిగింది. పట్టణంలోని పీఆర్భీయం జూనియర్, శ్రీఅరుణోదయ డిగ్రీ, ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎస్ఎఫ్ఎస్ పాఠశాలల్లో 7 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాటు చేయగా, సెంటర్ పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌లను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

మేడిపల్లి, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లాలో పలు కార్యక్రమాలకు మాజీ ఎంపీ, ఎమెల్సీ కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. దీనిలో భాగంగా మేడిపల్లి మండలంలోని పోరుమల్ల గ్రామానికి చెందిన వేణుబాబు కుటుంబ సభ్యులను కల్వకుంట్ల కవిత పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు మకలి దాసు, దేశవేని కృష్ణ, సంపత్, రాజేందర్, లక్ష్మణ్, నాగరాజు, అజీం, నారాయణ తదితరులున్నారు.

## కోరుట్లకు క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేస్తా

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



క్రికెట్ క్రీడాకారుల కోసం ప్రత్యేక మైదానం ఏర్పాటు చేస్తానని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్‌లో కేపీఎల్ క్రీడాకారుల వేలం పాట కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్‌రావు పేర క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం అబినందనీయమని, ఈ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించడానికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. కోరుట్లలో క్రికెట్ అసోసియేషన్‌కు హెచ్‌సీఏతో గుర్తించే వచ్చేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం కేపీఎల్ క్రికెట్ క్రీడాకారుల వేలం పాటను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మొయిజ్, బాలరాజు, అబూబకర్, అస్లాం, గౌరవాధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, లీగల్ అడ్వైజర్ బోయిని సత్యం, నాయకులు తిరుమల గంగాధర్‌గౌడ్, జిందం లక్ష్మీనారాయణ, నయీం, మార్కెట్ కమిటీ చైర్మెన్ పన్నాల అంజిరెడ్డి పాల్గొన్నారు.




## ఘనంగా మధుయాస్కీ జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్, మాజీ ఎంపీ మధుయాస్కీగౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జువ్వాడి భవన్‌లో బర్త్‌డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధుయాస్కీగౌడ్ తెలంగాణ ఉద్యమ నాయకుడని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర వహించారన్నారు. పార్లమెంట్ లోపల, బయట తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై పోరాడి, తెలంగాణ బిల్లు అమోదింపచేసి, రాష్ట్ర ఏర్పాటులో కీలకపత్ర వహించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండలాధ్యక్షుడు కొంతం రాజం, మార్కెట్ కమిటీ చైర్మెన్ పన్నాల అంజిరెడ్డి, బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మెట్‌పల్లి బ్లాక్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మెట్‌పల్లి బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు ఎండి.నయీం, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్‌గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఎలిశెట్టి భూంరెడ్డి, ముంజ రాజం, రాకేష్, శంకర్, అరుణ్‌రావు, గణేష్‌రెడ్డి, శంకర్, వెంకటి, వెంకటేష్, రమేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

భీమారం, ప్రభాతవార్త



ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి నాయకత్వంలో భీమారం మండలంలోని వెంకట్రావ్‌పేట్ గ్రామానికి చెందిన కాటిపెల్లి రాజవ్వ రూ. 28వేలు, చిపిరిశెట్టి లింగయ్య రూ. 12వేలు, కట్ట లక్ష్మీరాజం రూ. 16వేలు చెక్కులను అందించిన కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించడానికి కృషి చేసినటువంటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, స్థానిక కాంగ్రెస్ నాయకులకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపెల్లి అజయ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.సయ్యద్, ఫ్యాక్స్ చైర్మెన్ కానుగంటి శ్రీనివాస్, సోషల్ మీడియా ఇంచార్జ్ భూరం అరుణ్, మాజీ ఉప సర్పంచ్ ఎండి.ముబ్బుల్, కొత్తపెల్లి కిరణ్, చెట్‌పల్లి నాగరాజ్, అంగడి ఆనంద్, ముదిగొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాల పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు, పూసర్ల సంఘం మాజీ అధ్యక్షుడు చేని నగేష్ ఇటీవల మృతి చెందగా ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు.. ఈ సందర్భంగా కుటుం బానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్సీ కవిత హామీ ఇచ్చారు..

# కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ కవిత

సారంగాపూర్ ప్రభాత వార్త :



జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత , మాజీ జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఆదివారం సందర్శించారు, పాఠశాల పరిసర ప్రాంతాలను, కిచెన్ స్టోర్ ను, పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు,విద్యార్థినుల తో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు, అనంతరం మాజీ పార్లమెంటు సభ్యురాలు ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూపెంచిన డైట్ చార్జీలను కస్తూర్బా పాఠశాలలకు వర్తింపజేయకపోవడం బాధాకరం అని అన్నారుకస్తూర్బా పాఠశాలలకు కూడా పెంచిన డైట్ చార్జీలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర వ్యాప్తంగా 472 కస్తూర్బా పాఠశా లలున్నాయి విద్యార్థులు అందరికీ పౌష్టికాహారం అందించాలన్నారు సర్వ శిక్ష అభియాన్ కింద పాఠశాలల్లో పనిచేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేస్తామని గతంలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు ఉపాధ్యాయులందరినీ కూడా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారుకెసిఆర్ మొదలు పెట్టిన గురుకుల పాఠశాలల లక్ష్యాన్ని దెబ్బతీయకూడదు అని అన్నారువిద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ప్రభుత్వం రాజీ పడకూడదు అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు

# ఒకే డైట్, ఒకే మెనూ అమలు చేయాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో నిర్వహించబడుతున్న అన్ని రకాల రెసిడెన్షియల్ , నాన్ రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలల్లో సైతం డైట్ చార్జీలు , మెనూ ఒకేలా అమలు చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియు) జగిత్యాల జిల్లా శాఖ ప్రభుత్వాన్ని కోరింది. స్థానిక విద్యానగర్ లోని ఎస్టియు భవన్లో ఆదివారం జరిగిన ప్రత్యేక సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్ , బైరం హరికిరణ్ మాట్లాడుతూ విద్యార్థులదర్ని రాష్ట్ర ప్రభుత్వం తారతమ్యాలు లేకుండా తన బిడ్డల్లా ఒకేలా పరిగణించాలని, ప్రభుత్వం తన ఆధీనంలో విద్యార్థి ఎక్కడ చదివినా తన విద్యార్థి గానే భావించాలన్నారు. సాంఘిక సంక్షేమ , మైనారిటీ, మోడల్, కేజీబీవీ తదితర హాస్టల్లో ఒకలా , వీటికి భిన్నంగా నాన్ రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలలో మరోలా వేరువేరుగా డైట్ చార్జీలు, మెనూ పాటించడం వల్ల విద్యార్థుల మధ్య అనేక అంతరాలు ఏర్పడి విద్యా ప్రమాణాల మీద ప్రభావం చూపుతున్నాయన్నారు. ప్రభుత్వం కేవలం రెసిడెన్షియల్ పాఠశాలలనే కాకుండా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కూడా కృషి చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా , స్థానిక అనుకూల లభ్యత ను దృష్టిలో ఉంచుకొని డైట్ చార్జీలు , మెనూ అమలు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైతం ఉదయం అల్పాహారం, పాలు అందించాలని, అలాగే మధ్యాహ్న భోజన నిర్వాహణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి, ఉపాధ్యాయుల ప్రమేయం లేని పర్యవేక్షణ విధానం ఉండాలని కోరారు. అన్ని ప్రభుత్వ పాఠశాలను సమీర్ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని కోరారు. పరీక్ష ఆధారంగా ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్ ప్రక్రియ చేపట్ట వద్దని ప్రభుత్వం ఒకవైపు నిబంధన విధిస్తూ... మరొకవైపు పరీక్ష ఆధారంగానే వివిధ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో అడ్మిషన్లు తీసుకోవడం వల్ల రెసిడెన్షియల్ , నాన్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల మధ్య తీవ్ర తారతమ్యానికి ప్రభుత్వమే బీజం వేస్తున్నదని తప్పు పట్టారు. కులాలు, మతాల పేరుతో వేర్వేరు పాఠశాలల ఏర్పాటు విధానానికి స్వస్తి పలికి ఒకే దేశం ఒకే విద్యా విధానం రావాలని, కామన్ స్కూల్ విద్యా విధానం ద్వారా విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి బండి శ్రీనివాస్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మేకల ప్రవీణ్, జిల్లా నాయకులు మురళి, తిరుపతి చారి, రాజేశం నంద్యా నాయక్ , వివిధ మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుండెల నరేష్, విద్యామని కృష్ణ ,దశరథ్ రెడ్డి, రాజేష్, గంగాధర్ , తిరు పతిరెడ్డి తదితరులు ఉన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహం మార్చడం సరికాదు

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ తల్లి విగ్రహం కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం సరికాదని, ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ ను, ఆదేశాలను ధిక్కరించి జగిత్యాల పట్టణంలో ఉద్యమ తెలంగాణ తల్లి ఏర్పాటుకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పూనుకున్నారు. ఆదివారం నాడు భారీ ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించడానికి భూమి పూజ నిర్వహించారు. ఆదివారం నాడు ఎమ్మెల్సీ కవిత జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవితకు బీఆర్ఎస్ కార్యకర్తలు గజమాలతో ఘనస్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ కవిత పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ప్రభుత్వం ఎన్ని జీవోలు, గెజిట్ లు జారీ చేసినా ఉద్యమ తెలంగాణ తల్లినే తాము ప్రతిష్టించుకుంటామని తేల్చిచెప్పారు. కేసులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఉద్యమకాలంలో తెలంగాణ తల్లి తమకు స్ఫూర్తిని ఇచ్చిందని, ధైర్యాన్ని నింపిందని తెలియజేశారు. ఉద్యమ తెలంగాణ తల్లి చేతిలోని బతుకమ్మను కాపాడుకొని విశ్వమంతా వ్యాపింపజేస్తామని తెలిపారు. తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదాడిని గ్రామ గ్రామాన ఎండగడుతామని అన్నారు. గ్రామ గ్రామాన ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తామని చెప్పారు. సర్వ శిక్ష అభియాన్ పథకం కింద పనిచేస్తున్న వారితో పాటు కస్తూర్బా పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లను రెగ్యులరైజ్ చేస్తానని గతంలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, వెంటనే ఆ హామీని అమలు చేసి టీచర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో తాను ఎంపీగా ఉన్న సమయంలో జూనియర్ కాలేజీని మంజూరు చేయాలని స్థానికులు కోరారని, దాంతో అప్పటి సీఎం కేసీఆర్ జూనియర్ కాలేజీని మంజూరు చేశారని, త్వరలో కేసీఆర్ ఏ లక్ష్యంతో అయితే గురుకుల పాఠశాలల పెట్టారో ఆ లక్ష్యాన్ని దెబ్బతీసే విధంగా ఈ ప్రభుత్వం వ్యవరించిందని, దానికి ప్రతిచర్యగా బీఆర్ఎస్ ఉద్యమిస్తోందని అన్నారు.బి బీఆర్ఎస్ పార్టీ చేసిన ఉద్యమాల వల్ల ప్రభుత్వం గురుకుల పాఠశాల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడం, నూతన డైట్ మెనూను విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. మరోవైపు, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.... సంజయ్ పార్టీ మారినా కూడా ప్రజలు కేసీఆర్ తో , బీఆర్ఎస్ పార్టీతో ఉన్నారని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ వచ్చి జగిత్యాలలో ప్రచారం చేసినా కూడా బీఆర్ఎస్ అభ్యర్థి అయిన సంజయ్ కుమార్ ను ప్రజలు గెలిపించారని, అంటే ఇది సంజయ్ వ్యక్తిగత గెలుపు కాదని, కేసీఆర్ గెలుపుగా చూడాలని సూచించారు. నాయకులు పార్టీ మారినంత మాత్రానా బీఆర్ఎస్ పార్టీకి వచ్చే నష్టం ఏమీ లేదని, బీఆర్ఎస్ కార్యకర్తలు పటిష్టంగా ఉన్నారని తెలిపారు. రానున్న రోజుల్లో గులాబీ జెండాను472 నాఎగరేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఇన్ జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత, మాజీ మార్కెట్ చైర్మన్ లోక బాపి రెడ్డి , దావా సురేష్ తదితరులు పాల్గొన్నారు

# వార్త పాత్రికేయుడి తండ్రిని పరామర్శించిన జీవన్‌రెడ్డి

ప్రభాత వార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో పర్యటనలో భాగంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తుంగూరు గ్రామంలో వార్త పాత్రికేయులు వెంకటేష్ తండ్రి మల్లయ్య కి ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీ కావడంతో వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వార సహాయం పొందటానికి తన వంతుగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెరుపురి సుభాష్ యాదవ్, ఉపాధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జోగి రెడ్డి, మాజీ యూత్ అధ్యక్షులు మల్ రెడ్డి, ఉమ్మడి మండల ప్రచార అధ్యక్షులు గుడిసె జితేందర్ యాదవ్, మాజీ ఎంపీపీ మసర్తి రమేష్, మాజీ జెడ్పిటిసి ముక్క శంకర్, యూత్ అధ్యక్షులు అఖిల్ గౌడ్, నర్సింగరావు (బంటీ), సీనియర్ నాయకులు తిరుపతి, ప్రవీణ్, అభిలాష్ యాదవ్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# జగిత్యాల వార్త



# సిఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త.



జగిత్యాల మండలం రూరల్ కన్నపూర్ గ్రామానికి చెందిన నాగరాజుకి పదివేల రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం రోజున ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాతపూర్ కు చెందిన లబ్ధిదారులు కొప్పెర మానసకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ 60 వేల విలువ గల చెక్కును అదే గ్రామానికి చెందిన నీలం లక్ష్మికి మంజూరైన 16 రూపాయల చెక్కును ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఇరువురికి ఆదివారం రోజున ఇందిరా భవన్ లో లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటీసీలు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా దత్తాత్రేయ జయంతి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రం కృష్ణానగర్ లోని శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో దత్తాత్రేయ జయంతిని పురస్కరించుకొని గత వారం రోజుల నుండి 108 మంది భక్తులచే సామూహిక శ్రీ గురు చరిత్ర పారాయణం నిర్వహించారు.ఆదివారం ముగింపు కార్యక్రమంలో ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకం, తులసి అర్చన, పుష్పార్చన, హారతి, మంత్రపుష్పం సమర్పణ, తీర్థ ప్రసాద వితరణ, అవ బృత స్నానం, పల్లకి సేవ, అన్న ప్రసాదం జరిగింది. ఈనాటి కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేణుమాధవ్ ఆచార్య, ప్రముఖ వేద పండితులు, పురాణబ్రహ్మ బిరు దాంకితులు, బ్రహ్మశ్రీ, సభాపతి, తిగుళ్ల విషు శర్మ, కార్యక్రమక్రతువు నిర్వహించారు. ఈనాటి కార్యక్రమంలో అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, మారకైలాసం, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, టి. రవిచంద్ర, రామకృష్ణారావు, రామ్ కిషన్ రావు, గంగాధర్, మారుతీ రావు, శ్రీనివాస్ గౌడ్, రాజలింగం, మారుతి, తిరుపతి గౌడ్ మరియు భక్త బృందం పాల్గొన్నారు.

# ఘనంగా మధుయాష్కి గౌడ్ జన్మదిన వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో మాజీ ఎంపీ పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# ప్రశాంత వాతావరణంలో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలి

**- జువ్వాడి కృష్ణారావు**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



క్రైస్తవ భక్తులు రానున్న క్రిస్మస్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చి ఆవరణంలో గత రెండు రోజులుగా జరిగిన క్రీస్తు జన్మ జాతరలో కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు ఆదివారం పాల్గొని మాట్లాడారు. మంచి మార్గాలను అన్వేషించి భక్తిశ్రద్ధలతో జీవించాలని కోరారు. అనంతరం కృష్ణారావును స్థానిక పాస్టర్ బాబురావు శాలువాతో సత్కరించారు. బెంగ ళూరు నుంచి వచ్చిన జెన్నీ క్రిస్టఫర్ వాక్యోప దేశాన్ని అందించారు. నేను అనే అహంతో ఎవరు జీవించవద్దని, అలా ఎవరు జీవించిన వారి భవిష్యత్తు అంధకారమేనని తెలిపారు. ప్రేమ ఆప్యాయలతో జీవించాలని అప్పుడే సరియైన మార్గంలో నడిచిన వారం అవుతామని గుర్తు చేశారు. జన సమితి కోరుట్ల నియోజకవర్గం కన్వీనర్ కంతి మోహన్ రెడ్డి ని, డబ్బా గ్రామానికి చెందిన నేమూరి జెస్సికాను శాలువాతో ఘనంగా సత్కరించి పలువురు అభినందించారు. అనంతరం చిన్నారులు నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పాస్టేట్ చైర్మన్ రెవరెండ్ జీవరత్నం అయ్యగారు, పాస్టర్ ఇమ్మానియేల్, నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడా శ్రీకాంత్ రెడ్డి, ప్రమోద్, దేశెట్టి జీవన్, అమృత రాజ్, కచ్చకాయల సంజీవ్, డాక్టర్ శ్రీధర్, ఏసురత్నం, కర్ణాకర్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ పోస్టర్ ఆవిష్కరణ

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త

తెలంగాణ భాషా సాంస్క ృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ వద్ద భరతముని జయంతి సందర్భంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డు కొరకై 2 ఫిబ్రవరి 2025 తేదీన 200 వందల మంది విద్యార్థులతో నిర్వహించే ద్విశత నృత్యోత్సవం బ్రోచర్ని రవీంద్ర భారతి లో గల భాషా సాంస్క ృతిక శాఖ కార్యాలయంలో డాక్టర్ మామిడి హరికృష్ణ చేతులమీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది . భాషా సాంస్క ృతిక శాఖ వారి ఆధ్వర్యంలో వారి పూర్తి సహకారంతో ఈ మహా బృంద నృత్యం నిర్వహించడం జరుగుతుంది మెట్టుపల్లిలోని అంబేద్కర్ స్టేడియంలో ఈ మహా బృంద నృత్య కార్యక్రమం 2 ఫిబ్రవరి 2025 వ తేదీన నిర్వహించడం జరుగుతుంది ఈ మహా బృంద నృత్యానికి తెలంగాణ భాషా సాంస్క ృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ మరియు డాక్టర్ కళాకృష్ణ సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత మరియు కళాతపస్వీ రతన్ కుమార్ ఇంటర్నేషనల్ క్లాసికల్ డాన్స్ ఆర్టిస్ట్ మరియు పేరిణి రాజకుమార్ ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ జాతీయ అవార్డు గ్రహీత వీరంతా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చే స్తున్నారు. ఈ మహా బృంద నృత్యంలో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా మహారాష్ట్ర, తమిళనాడు ,కర్ణాటక మరియు ఇతర రాష్ట్రాల నుండి కూడా



కళాకారులు మరియు నాట్యగురువులు పాల్గొనడం జరుగుతుంది ఈ కార్యక్రమ బ్రోచర్ ఆవిష్కర ణలో మీనాక్షి నృత్య కళానిలయం సంస్థ నిర్వాహకులు నాట్య గురువు నవరస నాట్య మయూరి టి శ్రీవాణి, గౌరవ అధ్యక్షులు గుర్రాల గంగాధర్ సభ్యులు వేదశ్రీ పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి కూచిపూడి నృత్య పోటీలలో మెట్‌పల్లి చిన్నారులు

మెట్పల్లి అర్బన్ ప్రభాతవా ర్త



తెలంగాణ రాష్ట్ర స్థాయి కూచిపూడి నృత్య పోటీ లలో జగి త్యాల జిల్లా మెట్‌పల్లి పటణంలో ని చిన్నారులు అంకతి విశ్వం భర,శ్రీ గాయత్రి హర్షాలి, అక్షిత, రిత్విక, వైజ్ఞానిక, నిత్యశ్రీ, శ్రీకృతి, సుధీక్ష ప్రతిభ కనపరిచారు. హైద రాబాదు లోని పొట్టి శ్రీరా ములు తెలుగు విశ్వ విద్యాలయంలో గల ఎన్టీ ఆర్ కళామందిరంలో అది వారం ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సహ కారంతో శివాని ఆర్ట్స్ అసోసియేషన్ 15వ వార్షికోత్సవం సందర్భంగా తెలుగు నృత్య పద్య కవిత పోటీలు నిర్వహించారు.ఇందులో భాగంగా మీనాక్షి నృత్య కళా నిలయం గురువు శ్రీవాణి ఆధ్వర్యంలో మెట్ట్ పల్లి ప్రాంత చిన్నారులు పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచిన చిన్నారులకు కార్య క్రమ నిర్వాహకులు శ్రీ పరమేశ్వర్ ప్రశంస పత్రాలు,మెమెంటోలు అంద జేసి అభినందించారు. ఈకార్యక్రమంలో సంస్థ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్నను దర్శించుకున్న నర్సింగరావు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

మండలంలోని డబ్బా గ్రామంలో ఆదివారం బిల్కుల మల్లన్న జాతర ఉత్సవానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తాజా మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్ ఇంటిలో తేనీటి విందు స్వీకరించి , గ్రామ సమస్యలు, అభివృద్ధి విశేషాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముదిరాజ్ సంఘం సభ్యులు సాల్వతో నర్సింగరావును సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూదిగం గంగాధర్, అక్కినపల్లి జిలేష్, భూస రాజేశ్వర్, ముదిరాజ్ సంఘ సభ్యులు, పబ్జి యూత్ సభ్యులు, ఆదర్శ యూత్ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# చైతన్య నగర్ వడకట్టు సంఘం అధ్యక్షుని ఎన్నిక

మెట్‌పల్లి టౌన్ ప్రభాత వార్త



చైతన్య నగర్ నెంబర్ 2 వాడకట్టు సంఘం ఎన్నికలు పట్టణంలోని వాసవి దేవాలయంలో నిర్వహించారు సంఘ సబ్యులు సమావేశమై నూతన అధ్యక్షునిగా బడారి గోపి కృష్ణ ని సంఘ సబ్యులు ఏకగ్రీవం గా ఎన్నుకు న్నారు ఈ సమావేశానికి జగిత్యాల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలా రపులింబాద్రి పట్టణ అధ్యక్షులు మైలారపు రాంబాబు సమక్షంలో కన్వీనర్ గా వెలగందుల తిరుపతి ఎన్నికను నిర్వహించడం జరిగింది నుతనం గా ఎన్నికైన గోపికృష్ణ ను స్నేహలయ అసోసియేషన్ సభ్యులు ఆర్యవైశ్యులు పలువురు అభినందనలు తెలిపారు

# బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ప్రత్యేక పూజలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

మండలంలోని డబ్బా గ్రామంలో ఆదివారం నుంచి మంగళవారం వరకు జరిగే బిల్కుల మల్లన్న జాతర కార్యక్రమానికి కోరుట్ల మాజీ శాసనసభ్యులు, జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అందరినీ పలకరించి వారి బాగోగులు తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచులు పుప్పాల నర్సయ్య, కంతం రమేష్, జాజాల జగన్ రావు, నేమూరి సత్యనారాయణ, ఎలుక అశోక్ గౌడ్, కోటి అరుణ్, సుంకరి రాజేష్, దుద్దుల మైపాల్ తదితరులు పాల్గొన్నారు.






# మెట్‌పల్లి ఎస్ఐగా కిరణ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెట్ పల్లి ఎస్ఐగా కిరణ్ కుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. మెట్‌పల్లి ఎస్ఐ చిరంజీవి నందిపేటకు బదిలీపై వెళ్లగా.. మల్లాపూర్ నుండి మెటుపల్లి ఎస్ఐ గా కిరణ్ కుమార్ ను ఉన్నతాధికారులు బదిలీ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు.

# వైభవంగా దత్తాత్రేయ జయంతి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలం లోని ఆత్మకూర్ గ్రామ ఓం శ్రీ సాయి దివ్య మందిరంలో ఆలయ 12వ వార్షికోత్సవం, దత్తాత్రేయ స్వామి జయంతి ఉత్సవాలను ఆదివారం వైభవంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా..ఉదయం ఆలయ ప్రాంగణంలో ఓంకార జెండా ఆవిష్కరణ,దత్తాత్రేయ, సాయి, గణపతి విగ్రహాలకు పంచామృత అభిషేకం, మధ్యాన్నం హారతి, పల్లకి సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగుల నర్సింలు, గంగవ్వ,గంగుల లింగయ్య, రాజుబాయి ల జ్ఞాపకార్థం గంగుల లక్ష్మి, లక్ష్మినర్సయ్య లు అన్నప్రసాద దాతగా వ్యవహరించగా..భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరిని ఆలయ కమిటీ తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు మునుగోటి రవి శర్మ, రఘు శర్మ, ఆలయ అధ్యక్షుడు బిజ్జరపు నవీన్, సభ్యులు మాకునూరి గంగాధర్,కొడిగంటి లింబాద్రి, గంగుల బలరాం, పాలెపు రాజన్న,గుంటుక కైలాష్, పాలెపు సత్యనారాయణ, మారిశెట్టి రాజాం,దాత్రిక లక్ష్మినారాయణ, బండి నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు

మెట్‌పల్లి టౌన్ ప్రభాత వార్త:



అమరజీవి పొట్టి శ్రీరాములు వ్నర్ధతి సందర్భం గా ఆదివారం ఆర్య వైశ్య సంగం ఆద్వర్యం లో ఘనంగా నివాళులు అర్పించారు ఇందులో బాగంగా జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు వర్ధంతి సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం రెండు నిమిషాలు మోనం పాటించారు అనంతరం మెట్పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు మాట్లాడుతూ పొట్టి శ్రీ రాములు చేసిన సేవలను కొనియాడారు వైశ్య జాతికి అయన వన్నె తెచ్చారు అని అన్నారు ఈ కార్యక్రమం లో వాసవి సంఘము కార్యదర్శి ఎల్మీ రవి సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్ వాసవి దేవాలయం అధ్యక్షులు చాడ సురేష్ వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ వాసవి విద్యా కమిటీ అధ్యక్షులు పడిగల శ్రీనివాస్ కార్యదర్శి బండారి శివ యువజన సంఘం అధ్యక్షులు చకినం కేదార్నాథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరి నవీన్ కుమార్ పామ్ పట్టి అరుణ్ కట్కం శంకర్ పాల్గొన్నారు

# ఉద్యోగుల సామాజిక భద్రతకై పాత పెన్షన్ పునరుద్ధరించాలి

## టిఆర్ టిఎఫ్ జిల్లా అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ గౌడ్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సిపిఎస్)ని రద్దు చేసి రాష్ట్రంలోని సుమారు రెండు లక్షల మంది సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఉపశమనం కల్పించాలని టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్నీ కోరారు. జీవో 57 ప్రకారం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలన్నారు. ఆదివారము గంభీరావ్ పేట మండల కేంద్రంలో మండల టిఆర్ టిఎఫ్ అధ్యక్షులు ముత్తయ్య గారి నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఇప్పటికే రెండు రాష్ట్రాలైన రాజస్థాన్, చత్తీస్ గడులు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ కై ముందుకు వస్తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్రం కూడా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించుటకై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయున్నీ ఒక ప్రధానోపాధ్యాయున్నీ నియమించాలన్నారు. పెండింగ్ లో ఉన్న అన్ని రకాల సప్లిమెంటరీ బిల్లులను, మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులను, సరెండర్ లీవ్ బిల్లుల అన్నింటిని త్వరితగతిన ఉద్యోగుల వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలన్నారు. 317 జీవో ద్వారా నష్టపోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ స్థానికత ఆధారంగా బదిలీ కోరుకున్న వారందరికీ బదిలీకి అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి సిహెచ్ బాలకిషన్, జిల్లా కౌన్సిలర్ లు శనిగరం రామచంద్రం, శనిగరం భాస్కర్, శనిగరం బాలరాజు, గద్యాడపు శ్రీనివాస్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్త జయంతి వేడుకలు


గంభీరావుపేట, ప్రభాతవార్త:



దత్త జయంతి వేడుకలు ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. దత్త పౌర్ణమి పురస్కరించుకొని మండల కేంద్రంలోని అయిత రమేష్ వసంత, బొందుగుల ఆంజనేయులు అనసూయ ఆధ్వర్యంలో శ్రీ దత్త జయంతోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ మంత్రోత్సవ చరనలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సౌందర్యలహరి ఆధ్వర్యంలో సామూహిక పారాయణము చేశారు. గత 30 సంవత్సరాలుగా దత్త జయంతి వేడుకలు తమ స్వగృహంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అయిత రమేష్ గుప్త, బొందుగుల ఆంజనేయ గుప్తలు ఈ సందర్భంగా తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో జయంతి వేడుకలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నూతన ప్రెస్ క్లబ్ పాలకవర్గాన్ని సత్కరించిన బిజెపి నేతలు

తంగళ్ళపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:



తంగళ్లపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో మండల బిజెపి నేతలు నూతన ప్రెస్ క్లబ్ పాలకవర్గాన్ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ఎప్పుడూ పోరాడుతూ వారికి అండగా నిలిచేది విలేకరులే అన్నారు. ప్రెస్ క్లబ్ పాలకవర్గాన్ని సన్మానించి న బీజేపీ నాయకులకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సిరిపాక ప్రణయ్, పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి కాళి చరణ్, ఉపాధ్యక్షుడు ఇటికల రాజు, మండల సోషల్ మీడియా కన్వె అరుణ్, ప్రెస్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో శనివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో జి. రాకేష్ (25) అనే యువకుడు మృతి చెందాడు. వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రాకేష్ తన ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తూ జగ్గయ్యపల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వాహనం అదుపుతప్పి క్రిందపడి మృతి చెందాడా లేక ఎవరైనా యాక్సిడెంట్ చేశారని అనేది తెలియలేదు. ఇది కావాలని ఎవరో యాక్సిడెంట్ చేశారని, మాకు న్యాయం జరగాలి అంటూ మృతుడి కుటుంబ సభ్యులు రోడ్డుపై టెంటు వేసుకొని శవంతో పాటు సంఘటన స్థలం వద్దనే ఆందోళనకు దిగారు.

## స్పీడ్ బ్రేకర్ వద్ద మరో ప్రమాదం

కమలాపూర్, ప్రభాత వార్త:

శనివారం కమలాపూర్ లో ప్రమాదం జరిగిన 24 గంటల్లోనే విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో అదే స్పీడ్ బ్రేకర్ వద్ద మరో ప్రమాదం జరిగింది. తరచూ ప్రమాదాలకు కారణమవుతున్న స్పీడ్ బ్రేకర్ ఆదివారం మరో బాధితుల్ని బలిగొంది. జయగిరి గ్రామానికి చెందిన ప్రేమలత, ఆమె భర్త పరకాల నుంచి తిరిగి వస్తుండగా స్పీడ్ బ్రేకర్ వద్ద బైక్ అదుపు తప్పింది. ఈ ప్రమాదంలో దంపతులు గాయపడ్డారు. ప్రమాదకరంగా మారిన స్పీడ్ బ్రేకర్ను అధికారులు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. పలుమార్లు ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వాహనాల వేగాన్ని తగ్గించేందుకు స్పీడ్ బ్రేకర్ను ఏర్పాటు చేసినప్పటికీ అది ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా స్పీడ్ బ్రేకర్ దగ్గరకు వచ్చే వరకు కూడా అది కనిపించడం లేదని, దీని వల్ల మేలు కంటే నష్టమే ఎక్కువగా జరుగుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని స్పీడ్ బ్రేకర్ను తొలగించి ప్రయాణికులకు భద్రత కల్పించాలని, ఇకనైనా ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారుల తీరుపై విసిగిపోతున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేరుస్తోంది

### - వొడితల ప్రణవ్

కమలాపూర్, ప్రభాత వార్త:



ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు మన ఊరు – మన కాంగ్రెస్ కార్యక్రమాన్ని విజయవంతం కొనసాగుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం కమలాపూర్ మండల కేంద్రంలోని ఉప్పులపల్లి, ఉప్పల్, కన్నూరు, భీంపల్లి, పంగిడిపల్లి, వంగపల్లి, లక్ష్మి పురం, మాదన్నపేట, శనిగరం, అంబాల, గూడూరు గ్రామాల్లో ఆయన ఇంటి ఇంటికి వెళ్లి తొమ్మిది లక్షల ముప్పై ఎనిమిది వేల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం కన్నూరు గ్రామంలో మీడియాతో వొడితల ప్రణవ్ మాట్లాడుతూ.... ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అలాగే ఏరియాలోని ప్రభుత్వాసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామన్నారు.

**- కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో...**

అల్లు అర్జున్ కేసు విషయంలో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, థియేటర్ దగ్గర మహిళ మరణించినప్పుడు స్పందించని కౌశిక్ రెడ్డి ఇప్పుడు స్పందించడం విడ్డూరంగా ఉందని, పబ్లిసిటీ స్టంట్ కోసమే కౌశిక్ రెడ్డి డ్రామాలని, అందుకే లేని పోని అపోహలు సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ లో తన ఉనికి కోసం ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి తనకు లేదని మండిపడ్డారు. ఇలాంటి చిల్లర ఆరోపణలతో రాజకీయ పబ్బం గడుపుకునే కౌశిక్ రెడ్డి బాధ్యతారాహిత్యానికి పాల్పడినందుకు హుజూరాబాద్ ప్రజలు గుణపాఠం చెబుతారని ప్రణవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని, ప్రతిపక్ష నేతల చేష్టలకు దిగిరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యూన్సీ రాణి రవీందర్, వైస్ చైర్మన్ ఐలయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని రమేష్ గౌడ్, చరణ్ పటేల్, పరశురాములు, రమేష్, మొగిలి, మనీష్, శివనందం, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి కుటుంబానికి బీమా తప్పకుండా ఉండాలి

### -కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి

తంగళ్ళపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:



ప్రతి కుటుంబానికి బీమా తప్పకుండా ఉండాలని, బీమా ఉన్న కుటుంబం దీమాగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆదివారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో అన్నారు. ఈ మేరకు మండల కేంద్రానికి చెందిన ఆకునూరి దేవయ్య గ తసంవత్సరం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో పాలసీ తీసుకోగా దురదృష్టవశాత్తు గత 9నెలల క్రితం దేవయ్య మరణించడం జరిగింది. దేవయ్య కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా 7,35,000 / చెక్కు రాగా సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రవీణ్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు మోర రాజు, పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆనందం, డైరెక్టర్లు బాలు, పరశురాములు, రాములు, సుద్దాల కరుణాకర్, పెద్దూరు తిరుపతి, రమేష్, మోర లక్ష్మీరాజం, సుద్దాల శీను, రాము, భరత్ మునిగల రాజు, ప్రశాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## గ్రూప్2 పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఎస్పీ

### - పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు

### -163 బిఎన్ఎస్ఎస్(144సెక్షన్)అమలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



జిల్లాలో పరిధిలో ఉన్న 26 గ్రూప్ 2 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాటు చేశామని, పరీక్ష కేంద్రాల వద్ద ,రూట్ లలో ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి, ఎస్.ఐ స్థాయి అధికారులను నియమించామని జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించి బందోబస్తులో ఉన్న అధికారులకు పలు సూచలు చేశారు. ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు సిబ్బంది ఉన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు కేకేకు ఆహ్వానం

తంగళ్ళపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 నుండి 25 వరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరగనుండగా బ్రహ్మోత్సవ వేడుకలకు హాజరుకావాలని ఆలయా కమిటీ సభ్యులు కేకే మహేందర్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవ వేడుకలలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాలను స్వీకరించాలని కేకేను వారు కోరారు..



# గ్రూప్2 పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

కరీంనగర్,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ కరీంనగర్ జిల్లాలో ఆదివారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. కలెక్టర్ పమేలా సత్పతి ఆదివారం ప్రభుత్వ గర్ల్స్ జూనియర్ కళాశాల తో బాటు ప్రభుత్వ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో గల పరీక్షల కేంద్రాలను సందర్శించారు. ఉమెన్స్ డిగ్రీ కాలేజీ లో అంధత్వ అభ్యర్థి సహాయకురాలి సహాయం తో పరీక్ష రాస్తుండటాన్ని కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు



(ఓఎంఆర్) పత్రాలను జాగ్రత్త గా భద్రపరచాలని, సిబ్బంది అంతా పరీక్షలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీ గా పరీక్షలు నిర్వహించాలన్నారు. ఉదయం జనరల్ స్టడీస్‌కి జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం మంది 26978 అభ్యర్థులకు గాను 13273 మంది హాజరు కాగా,13705 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.

## ఒలింపియాడ్ టెస్ట్‌కు అన్యుహ్య స్పందన

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త: శ్రీనివాస రామానుజన్ సేవలు చాలా విశిష్టమైనవని,కృషి మరవలేని దని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కరీంనగర్ వావిలాలపల్లి



లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో శ్రీనివాస రామానుజన్ స్మారకార్థం నిర్వహించినటువంటి అల్ఫోర్స్ మ్యాథ్ ఒలంపియాడ్ టెస్ట్ 2024 నిర్వహణ ప్రారంభోత్స వానికి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి భారతదేశ గర్వించదగ్గ శాస్త్రవేత్త రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామానుజన్ చిన్నతనం నుండే గణిత శాస్త్రంపట్ల శ్రద్ధ చూపెడుతూ గణిత శాస్త్రంలో అనేక విషయాలను కనుగొని గణిత శాస్త్రానికి నూతన అధ్యాయాన్ని రచించారని కొనియాడా రు.ప్రతి విద్యార్థి రామానుజన్ వలే కృషిచేసి వారి మార్గాన్ని అనుసరించి గణితంలో అద్భుతాలు సృష్టించడమే లక్ష్యంగా ముందుకు సాగి ఆదర్శంగా నిలవాలని చెప్పారు. రామానుజన్ విశిష్టతను విద్యార్థు లు తెలపడానికై, గణిత శాస్త్రంలో పట్టు సాధించే సాదింపచేయడానికి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో జాతీయ గణిత దినోత్స వాన్ని పురస్కరించుకొని అల్ఫోర్స్ మ్యాథ్ ఒలింపియాడ్ 2024 ను చాలా అట్టహాసంగా నిర్వహిస్తున్నామని వివరించారు. తెలంగాణ, మహారాష్ట్రలో అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో వివిధ పాఠశాలల కు చెందినటువంటి 5 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కరీంనగర్ జిల్లా కేంద్రంగా నిర్వహింపబడినటువంటి ఈ పరీక్షలో సుమారు 5197 విద్యార్థులు పాల్గొని ప్రతిభను చాటినట్లు తెలిపారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు 22వ తేదీన అతిథిల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల యజమాన్యాలు, కరస్పాండెంట్లు , ప్రిన్సిపాల్స్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యా సంస్థల ప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## అన్నదాన ట్రస్ట్ కు విరాళం అందజేత



చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండిలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటు కు చొప్పదండి పట్టణానికి చెందిన దూస లావణ్య రాము కుటుంబ సభ్యులు 18,117/ రూపాయలు ఆలయ కమిటీ కమిటీ సభ్యులకు అందజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ అయ్యప్పస్వామి కృపా కటాక్షములు ఎల్లవేళలా ఉండాలని వారికి ఆశీర్వచనాలను అందజేశారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షుడు ఎన్నవ మునిందర్, గుర్రం హన్మంత రెడ్డి, దండె లింగన్న, కటుకం మహేష్ ఉన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో కుంకుమ పూజ



చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు ఉదయం కుంకుమ పూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు పలువురు మహిళలు కుంకుమ పూజలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయినారు .అనంతరం వేద పండితులు విష్ణువర్ధనాచార్యులతో హోమ కార్యక్రమాలను నిర్వహించారు .భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులైనారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సింహచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ భక్తులకు ఆశీర్వచనాలను అందజేశారు

## ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

### సిపితో మాట్లాడిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర, ప్రభాతవార్త: గంగాధర మండల పరిధిలోని మధురానగర్ చౌరస్తాలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉందని దినిపై తక్షణమే ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కరీంనగర్ సిపి అభిషేక్ మహంతికి తెలిపారు నాలుగు మండలాలకు ప్రధాన కూడలిగా ఉన్న మధురానగర్ చౌరస్తాలో ప్రతిరోజు ట్రాఫిక్ రద్దీతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు ట్రాఫిక్ నియంత్రణ లోపించడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు ఆర్టీసీ బస్సులు రోడ్డుపై నిలపకుండా చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్ తో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు సానుకూలంగా స్పందించిన కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి తక్షణమే ట్రాఫిక్ చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేకు తెలిపారు ఆర్టీసీ బస్సులు కూడా రోడ్డుపై నిల్పకుండా తక్షణ చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేకు డిపో మేనేజర్ తెలిపారు.

## సాయిబాబా ఆలయంలో అన్నదానం

చొప్పదండి ప్రభాతవార్త : చొప్పదండి పట్టణంలోని సాయి బాబా ఆలయంలో దత్త పౌర్ణమి సందర్భంగా ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నదాన



ప్రసాద్ ప్రసాద వితరణ చేశారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా కృపకు పాత్రులైనారు ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు చైర్మన్ గుర్రం మనుమంతరెడ్డి ట్రస్ట్ నాయకులు దండె లింగన్న దూస రము తదితరులు పాల్గొన్నారు

## అధ్యక్ష పదవిపై హైకమాండ్ నిర్ణయమే ఫైనల్

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



కరీంనగర్,ప్రభాతవార్త: బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులోనే తాను లేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పార్టీ నాయకత్వం తనకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా పెద్ద బాధ్యతలను అప్పగించిందన్నారు. ఆ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు తాను చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నానని చెప్పారు. తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగిస్తారని వస్తున్న వార్తలు, జరుగుతున్న ప్రచారమంతా ఊహాగానాలేనని కొట్టిపారేశారు. పార్టీ నాయకత్వం అసలు రాష్ట్ర అధ్యక్ష పదవిపై దృష్టి సారించనేలేదని స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్ష నియామకం విషయంలో బీజేపీ అధిష్టానం తీసుకునే నిర్ణయమే ఫైనల్ అని, అందరూ దానికి కట్టుబడి ఉండాలని కోరారు.ఆదివారం కరీంనగర్ లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు భారతీయ జనతా పార్టీలో పోలింగ్ అధ్యక్షుడి నుండి జాతీయ అధ్యక్ష నియామకం వరకు సమిష్టి నిర్ణయాల మేరకే జరుగుతాయన్నారు. ప్రస్తుతం సంస్థాగత ఎన్నికలు జరుగుతున్నాయనీ తెలిపారు..ఇంకా జిల్లా, రాష్ట్ర అధ్యక్ష నియామకాల అంశమే చర్చకు రాలేదన్నారు.. నాపై అభిమానంతో కొందరు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. పార్టీ నాయకత్వం నాకు హోంశాఖ సహాయ మంత్రిగా పెద్ద బాధ్యతలు అప్పగించిందన్నారు. ఆ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించి న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నని స్పష్టం చేశారు.అంతే తప్ప నేను రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులోనే లేననీ,జరుగుతున్న ప్రచారమంతా ఊహాగానాలే అని కొట్టి పారేశారు. మీడియా ఇలాంటి వార్తలు రాయడంవల్ల కొందరు కావాలనే నాకు వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు..అసలు నేను అధ్యక్ష రేసులోనే లేను, హైకమాండ్ ఆ నిర్ణయం కూడా తీసుకోలేదన్నారు..దయచేసి మీడియా, సోషల్ మీడియా మిత్రులకు చేతులు జోడించి విజ...ప్తి చేస్తున్నా...ఇలాంటి కథనాలతో పార్టీకి నష్టం జరిగే ప్రమాదముందని గుర్తు చేశారు..అట్లాగే వ్యక్తిగతంగా తనకి కూడా నష్టం జరిగే అవకాశముందని,దయచేసి ఇకపై అలాంటి కథనాలు రాయొద్దని కోరుతున్నని తెలిపారు..రాష్ట్ర అధ్యక్ష నియామకం విషయంలో బీజేపీ హైకమాండ్ తీసుకునే నిర్ణయమే ఫైనల్ అని,ప్రతి ఒక్కరూ హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని కోరుతున్నానని ఆయన తెలియజేశారు.

## లెదర్ పార్క్ ఏర్పాటుపై అసెంబ్లీలో మాట్లాడాలని ఎమ్మెల్యేను కోరిన నాయకులు

చొప్పదండి ప్రభాతవార్త :మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూములలో లెదర్ పార్కును ఏర్పాటు చేసేలా అసెంబ్లీలో మాట్లాడాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి



సత్యమును రుక్మాపూర్ లెదర్ ఇండస్ట్రీస్ పార్క్ సాధన చర్మకార ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పోతుర్రు రమేష్ కోరారు. ఈ మేరకు ప్లాకార్డు అందజేసి మాట్లాడారు. రుక్మాపూర్ మెగా లెదర్ పార్క్ ఇండస్ట్రీ పార్కు రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులను తక్షణమే మంజూరు చేసేలా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్పందించి తప్పకుండా తమ సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట లెదర్ ఇండస్ట్రీ పార్క్ అధ్యక్షులు మోతె స్వామి రుక్మాపూర్ లెదర్ ఇండస్ట్రీ సంఘం ఉపాధ్యక్షులు మొహమ్మద్ రసీనా జనరల్ సెక్రెటరీ కనకం శ్యామలత బూరుగుపల్లి మాజీ సర్పంచ్ గడ్డం అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పారమితలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త: కరీంనగర్ పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో "నిసర్గ" అనే పేరుతో ఘనంగా వార్షికోత్స వ వేడుకలు ఆదివారం నిర్వహించారు.. పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిసర్గ అనే అంశం ఆధారంగా ప్రకృతితో పాటు సాగే జీవన ప్రయాణం) జరిగిన ఈ వార్షికోత్స వంలో విద్యార్థులు అద్భుత ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా కాలంతో పోటీ పడుతూ ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.. విద్యా ర్థుల కృషిని అభినందించి, వారు సర్వతోముఖ వికాసానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రకృతిని, ప్రకృతి వనరులను సద్వినియోగ పరుచుకుంటూ ప్రకృతితో మమేకమై జీవించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత,వినోదరావు,రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, ప్రసాద్,రమణ, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయ కర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, సరిత, రాము, నాగరాజు,ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శాశ్వత బ్రిడ్జి నిర్మాణం కోసం కృషి చేస్తాం

### రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

బోయినిపల్లి, ప్రభాతవార్త: బోయినిపల్లి మండలంలోని వరదవెల్లి గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీ దత్తాత్రేయ స్వామివారి జయంతి ఉత్సవాలను ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం లు బోటులో వెళ్లి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు.అనంతరం ముఖ్య అతిథులు ప్రత్యేక పూజలు నిర్వహించి,దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం,ఎమ్మెల్యేలు ఆది,సత్యం మాట్లాడుతూ శాశ్వత బ్రిడ్జి నిర్మాణం కోసం కృషి చేస్తామని,వరదవెల్లిని పర్యాటక కేంద్రంగా రూపొందిస్తామని,"శ్రీ దత్తాత్రేయస్వామివారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని"ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యార్థులు ఆసక్తి ఉన్న రంగాల్లో

# రాణించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి





**కరీంనగర్,ప్రభాతవార్త:**విద్యార్థి దశ నుంచే చదువుతోపాటు ఆసక్తి ఉన్న రంగాల్లో రాణించాలని, తల్లిదండ్రులు సైతం పిల్లలను ప్రోత్సహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రతి ఆదివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మాస్క్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు (సప్తగిరి, రాంనగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలు, చింతకుంట ప్రాథమిక పాఠశాల) పలు అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఆత్మవిశ్వాసం, గ్రూప్ యాక్టివిటీస్, రీడింగ్ స్కిల్స్, స్టోరీ టెల్లింగ్, నటన, మెమోరీ ఇంప్రూవ్మెంట్, వ్యక్తిత్వ వికాసం, బాడీ లాంగ్వేజ్ తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం విద్యార్థులు ప్రదర్శించిన పలు నాటికలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమనికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంచి శిక్షణ అందించాలని నిర్వాహకులకు సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటే మనలోని భయం తొలగి ప్రతిభ బయటకు వస్తుందన్నారు. సృజనాత్మకత కూడా పెరుగుతుందన్నారు. చదువును కూడా సీరియస్ గా తీసుకుంటూ, ప్రతి ఆదివారం శిక్షణ తరగతులకు హాజరుకావాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సందేశాత్మక చిత్రాలు చూపించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డికి సూచించారు. మనమే సినిమా చూసిన అందులోని సంభాషణలు, నటన తీక్షణంగా పరిశీలించాలని విద్యార్థులకు సూచించారు. కథలు చెప్పడం సాధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మాస్క్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ భూనాథ చారి, ఇన్ స్ట్రక్టర్ శివరాం రెడ్డి, కోఆర్డినేటర్ వంగళ శ్రీధర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## విబిఆర్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ భగత్ నగర్ విగ్నేశ్వర కాలనీకి చెందిన ప్రముఖ స్థానిక వెటరన్ బ్యాట్మెంటన్ క్రీడాకారుడు భగవాన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని విబీఆర్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్ రెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్స రాలుగా బ్యాట్మెంటన్ రంగానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని అన్నారు. ప్రధానంగా కరీంనగర్ లో యువ క్రీడాకారులను గుర్తించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి మెరికల్ లాంటి బ్యాట్మెంటన్ క్రీడాకారులను గుర్తిస్తున్నామని అన్నారు.. క్రీడారంగంలో జాతీయ,రాష్ట్ర స్థాయి పథకాలు సాధించి కరీంనగర్ కు పేరు పతాక శీర్షికతో తీసుకెళ్లడానికి తాము కృషి చేస్తున్నామన్నారు. అలాంటివారికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. విజేతలుగా మొదటి బహుమతి గెలుపొందిన వెంకటయ్య, విష్ణు ప్రసాద్, రెండవ బహుమతి పొందిన విజేతలుగా నిలిచిన మట్ట ప్రభాకర్ రెడ్డి సుధాకర్ లకు బహుమతులు ప్రధానం చేశారు.

## సిద్దుల బాలకృష్ణ సంతాప సభ



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 137 ఏ, 2019 2020 , పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సిద్దుల బాలకృష్ణ ఈనెల 13వ తేదీన మృతి చెందారు. ఆయన జ్ఞాపకార్థం ఆదివారం అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 137 ఏ ఆధ్వర్యంలో అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ బాద్యుడు మాట్లాడుతూ సిద్దుల బాలకృష్ణ తన సేవలకు రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు, 8సార్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా గోల్డ్ మెడల్స్ సాధించడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. సమాజానికి చేసిన సేవ వెలకట్టలేనిదని, ఆయన మరణం తీరనిలోటని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్లు డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్( వాసుదేవ హాస్పిటల్),ఇంజనీర్ కోల అన్నారెడ్డి , ఇంజనీర్ ఈద కుమారస్వామి , గాలి పెల్లి నాగేశ్వర్, డిస్ట్రిక్ట్ గవర్నర్ చెర్మాల వెంకటేశ్వర్లు , వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చీకోటి శ్రీనివాస్ గాంధీ, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 2 మహేష్, ప్రసాద్,విద్యాసాగర్ రెడ్డి,సోమారపు వెంకటేశ్వర్లు, పూలల శ్యాం, తదితరులు పాల్గొన్నారు.

## ఓ వైపు ప్రచారం.. మరోవైపు సాయం

### ఓటర్ల అభిమానాన్ని చూరగొంటున్న నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ అభ్యర్థి, అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలుస్తున్నానని చెప్పిన నాటి నుంచి ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. పాఠశాలలు, లైబ్రరీలు, కాలేజీలను సందర్శి స్తూ నిరుద్యోగులు, ఉద్యోగులు, పట్టభద్రులతో సమావేశం అవుతున్నాడు. అంతేకాదు, నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చేందుకు ప్రత్యేక యాప్ ప్రారంభించారు. స్టడీ మెటీరియల్ నూ పంపిణీ చేస్తున్నారు,ఇక సమస్యలు తెలుసుకుంటూ సాధ్యమైనంత మేరకు సాయం చేస్తూ భరోసానిస్తూన్నాడు.. ఆత్మవిస్వసమే ఆయుధంగా ముందుకు సాగుతూ పట్టభద్రులకు అండగా నిలుస్తున్నారు.కరీంనగర్ జిల్లా అసోసియేషన్ బిల్డింగ్ మెటీరియల్ ఎంప్లాయిస్ యూనియన్ ను కరీంనగర్ లో ఆదివారం సంఘ సభ్యులందరితో కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి హాజరై నూతన కమిటీని అభినంధించి శాలువాలతో సత్కరించారు. కమిటీ సభ్యులు నరేందర్ రెడ్డికి మద్దతు తెలిపారు.. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని వెల్లడించారు. అధ్యక్షుడిగా కట్టనాగరాజ్, ముఖ్య సలహాదారుడిగా రామిడి మహేందర్ రెడ్డి, సతీష్ రాయ్ , ఉపాధ్యక్షుడిగా రమేష్,సిబ్బి నేటిగిరిధర్, శ్రీనివాస్, పవన్, జనరల్ సెక్రటరీగా అంకం శివ రామ్ , సహాయ సెక్రెటరీలుగా దుబాక వెంకటేష్, సాగర్, మంగళపల్లి శ్రీకాంత్, బడికల శ్రవణ్,గుడిసె దీపక్, కోశాధికారిలుగా గూడా నరేష్, పిట్టల పవన్ కార్యవర్గ సభ్యుడిగా కుంభం సాగర్ కుమార్, గొనె విష్ణు వర్ధన్, సుంకరి శ్రీనివాస్, వరుకోలు రమేష్, గోపి కుమార్ లు నియామకం అయినట్లు వివరించారు.

## భూపతిని పరామర్శించిన మాజీ ఎంపీ వినోద్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** పెద్దపల్లి మాజీ ఎంపీ గొట్టే భూపతి భార్య, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తల్లి గొట్టే శాంత అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను,ఆదివారం కరీంనగర్ లో మాజీ ఎంపీ బి.వినోద్ కుమార్ పరామర్శించారు.. ఆయనతో పాటు బిఆర్ యస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు, మాజీ మేయర్ రవీందర్ సింగ్,బిఆర్ ఎస్ నాయకుడు శ్రీనివాస్, సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ నెంబర్ బోర్డుల ఏర్పాటు



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** కరీంనగర్ నగరపాలక సంస్థ 10వ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో రోడ్ నెంబర్ 1 పేరిట, రోడ్డుకు ఇరువైపులా బోర్డులను,ఆదివారం ఏర్పాటు చేశారు. కీ.శే. పెరుక బుచ్చి రాజయ్య పటేల్ , నరసయ్య పటేల్ దాతల సహకారంతో హనుమాన్ నగర్ లో ఏర్పాటు చేసిన బోర్డులను స్థానిక కార్పొరేటర్ కాసర్ల ఆనంద్ ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ ఆనంద్ ను కాలనీ అసోసియేషన్ బాధ్యుడు సన్మానించారు. ఈ కార్యక్రమంలో 50 డివిజన్ మాజీ కార్పొరేటర్ జక్కని ఉమాపతి, కాలనీ అధ్యక్షుడు బండ అనంతరెడ్డి, కార్యదర్శి బైరెడ్డి మధుసూదన్ రెడ్డి, అనంతరెడ్డి, పేరుక రవీందర్ పటేల్, నరసింహారెడ్డి, బాల్ రెడ్డి, ఈశ్వరయ్య, గంప రమేష్, వీరేశం, హనుమాండ్లు లక్ష్మయ్యలతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని చేస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో లబ్ధి దారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మూడు నెలల క్రితం సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. అందులో భాగంగానే సిఎంఆర్ఎఫ్ ఫైళ్ల ప్రభుత్వానికి పంపించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు అందజేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ పేద మధ్య తరగతి ప్రజలకు అండగా నిలుస్తుందని నరేందర్ రెడ్డి వివరించారు.ప్రజల సంక్షేమం కోసం ఆరోగ్యశ్రీ పరిధిని పది లక్షలకు పెంచిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. లబ్ధిదారులకు 40 రోజుల్లోనే చెక్కుల రావడం జరిగిందన్నారు.రాబోయే రోజుల్లో మరిన్ని చెక్కులను పంపిణీ చేస్తామన్నారు.ఇది రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని చెప్పారు. చెక్కులు అందుకున్న వారిలో కొట్టె పోచయ్య, ఎన్.లక్ష్మి,ఉడుత కొమురయ్య,వి.ప్రకాష్ రావు,ఎం. రాజయ్య,జి.మధుసూధన్,జె.నర్స మ్మ, యాదగిరి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,వాడి వెంకట్ రెడ్డి,షబానా మహమ్మద్,ఊరడి లత,మహాలక్ష్మి, అస్తపురం తిరుమల,షేహెన్ష,మాసుం ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య సేవలు

**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** మాధవ సేవాసమితి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఆరెప ల్లి, సీతారాంపూర్, రాజరాజేశ్వర కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు చక్రవర్తుల రమణాచారి, ఎల్ రవికాంత్, శేష శైలజల ఆధ్వర్యంలో వైద్య బృందం రాజరాజేశ్వర కాలనీలో అనారోగ్యంతో వున్న 115 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరంలో భాగంగా మధుమేహ, థైరాయిడ్ పరీక్షలను కూడా నిర్వహించారు. బస్తీలోని ప్రముకుడు బొజ్జయ్య స్థానిక ప్రజల స్థితిగతులు, వారి ఆరోగ్య సమస్యల గురించి సమగ్రంగా తెలియజేశారు. అనంతరం డాక్టర్ రమణాచారి బస్తీ వాసులకు ఆరోగ్య సూచనలు, పరిసరాల పరిశుభ్రతల గురించి వివరించారు. ఈ శిబిరంలో మాధవ సేవాసమితి అధ్యక్షుడు ఎల్లంకి హనుమంతరావు, కార్యదర్శి గుర్రాల మహేశ్వర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్,విభాగ సహ వ్యవస్థ ప్రముఖ దావులూరి మురళీధర్ తో పాటు సమితి సభ్యులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని జ్ఞానసరస్వతి దేవాలయ బ్రహ్మోత్స వాలలో భాగంగా రెండవ రోజున సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని దీవించి తీర్థప్రసాదాలను అందించారు

# మాదిగల సమగ్ర అభివృద్ధి కోసం ఎస్సి రిజర్వేషన్‌ల వర్గీకరణ

## టిపిసిసి ఎస్సి అట్రాసిటి రాష్ట్ర ఇంచార్జి.. తిప్పారపు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

అన్ని రంగాలలో అనాధిగా వెనుకబడి పోయిన మాదిగలు, దాని ఉప కులాల సమగ్ర అభివృద్ధి కోసం, ఎస్సి రిజర్వేషన్‌ల వర్గీకరణ కోసం ఏళ్ల తరబడి సుదీర్ఘ పోరాటం జరుగుతుందని, అంతిమ దశకు చేరుకుని, ఫలితం వస్తున్న తరుణంలో మాలలు అడ్డుపడితే వారిని, బహిష్కరిస్తామని టిపిసిసి ఎస్సి అట్రాసిటి రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ అన్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో ఆదివారం మధువాని గార్డెన్‌లో జరిగిన మాదిగ రాజకీయ పార్టీల ప్రజాసంఘాల నాయకులు, దళిత సంఘాల ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు మాదిగ మేదావులు, ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మార్పిఎస్ జాతీయ ఉపాధ్యాక్షులు రుద్రారపు రాంచంద్రం అధ్యక్షత వహించగా, టిపిసిసి ఎస్సి డిపార్ట్‌మెంట్ అట్రాసిటి రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్, రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ ఛైర్మన్ బండ శ్రీనివాస్, రాష్ట్ర నాయకురాలు ఆకినపల్లి శిరిషలు హజరైయ్యారు. ఈ సందర్బంగా రాష్ట్ర నాయకులు తిప్పారపు సంపత్ మాట్లాడుతూ ఇంతకాలం మాదిగ జాతికి, దాని ఉపకులాలకు జరిగిన అన్యాయాలను ఆయన వివరించారు. ఇప్పుడు వర్గీకరణ ఘట్టం చివరి దశకు చేరుకున్నదని, వర్గీకరణను అడ్డుకునేందుకు మాల కులస్తులలోని ఒక వర్గం స్వార్థపూరిత రాజకీయాలతో అడ్డుపడుతున్నదని, అందులో కాంగ్రెస్ పార్టీ

ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, కె ఆర్ నాగరాజు, రేంజర్ల రాజేష్‌లను దళిత సమాజం నుండి బహిష్కరించడం జరుగుతుందన్నారు. మాలలు ఎస్సి రిజర్వేషన్‌పై వారి వైఖరి మార్చుకోకుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మాదిగలను ఓట్లు అడుగకూడదని, మాదిగలు సైతం మాలలను ఓట్లు అడగరని తిప్పారపు సంపత్ తేగేసి చెప్పారు. మాదిగలు ఏ రాజకీయ



పార్టీలో ఉన్న పార్టీలకు అతీతంగా, మనలో మన వారిని గెలిపించుకోవాలని రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మాణాలు చేసారు. రాజకీయ పార్టీల నాయకులు ప్రత్యేక్షంగా, పరోక్షంగా కుటీల రాజనీతితో వారి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం, మాదిగలను, మాలలను కరివేపాకులా వాడుకోవాలని చూస్తే, వారికి మాదిగ జాతి తగిన గుణపాఠం చెబుతామని రాష్ట్ర నాయకులు తిప్పారపు సంపత్ తీవ్రంగా హెచ్చరించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మాదిగ సంఘ రాష్ట్ర, జిల్లా నాయకులు మారపెల్లి శ్రీనివాస్, విడిదొడ్డి శ్రీనివాస్, కొండ్ర నరేష్, మొలుగూరి పూర్ణచందర్, పర్లపల్లి రమేష్, మిడిదొడ్డి రాజు, ఎర్ర రవీందర్, ఎర్ర రమేష్, బొరగాల రాజయ్య, మోరే మధు, సతీష్, టేకుల శ్రావణ్, కొలుగూరి కిరణ్, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, బొడ్డు సంజీవ్, వేల్పుల విజయ్, ఎర్ర నాగరాజు, అడ్వకేట్ మొలుగూరి సదయ్య, తునికి సమ్మయ్య, మిడిదొడ్డి స్వామి, మునిగాల మధు, మేకల రవీందర్, రవితేజ, ఎర్ర శ్రీధర్, ఆరపెల్లి ఎల్లయ్య, లంకదాసరి కళ్యాణ్, శనగిరపు భాస్కర్‌లతో పాటు వందలాది మంది దళితులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి

## జిల్లా సిఐటియు డిమాండ్

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా సిఐటియు డిమాండ్ చేయడం జరిగింది. అలాగే లేబర్ వెల్ఫేర్ బోర్డ్ సైటు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.... ఇప్పుడున్న పెళ్లి స్కీమ్ 30,000 రూపాయలను లక్ష రూపాయలకు పెంచాలని, కాన్పు డబ్బులు 30,000 రూపాయల నుంచి లక్ష రూపాయలకు పెంచాలని, భవన నిర్మాణ కార్మికుడు సాధారణంగా చనిపోతే ఇచ్చే లక్ష 30 వేల రూపాయలు ఏదైతే ఉందో అది ఐదు లక్షల రూపాయలకు పెంచాలని, భవన నిర్మాణ కార్మికుడు దురదృష్టవశాత్తు యాక్సిడెంట్లో చనిపోతే ఇచ్చే ఆరు లక్షల స్కీం ఏదైతే ఉందో అది పది లక్షలకు పెంచాలని, భవన నిర్మాణ రంగంలో పని



చేస్తున్నటువంటి కార్మికులకు ఇండ్లు లేని వారిని గుర్తించి ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు నిర్మించివ్వాలని, భవన నిర్మాణ కార్మికులకు ఆరోగ్య భద్రత కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు భవన నిర్మాణ సంఘం సహాయ కార్యదర్శి గురిజాల శ్రీధర్, భవన నిర్మాణ అధ్యక్షులు ఎడపల్లి బాబు, బొజ్జ శీను, బొడ్డు రాజలింగం, ఎడపల్లి రాజు, కార్మికులు పాల్గొన్నారు.

# శ్రీ దత్తాత్రేయ స్వామివారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

## రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

బోయినిపల్లి మండలంలోని వరదవెల్లి గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీ దత్తాత్రేయ స్వామివారి జయంతి ఉత్సవాలను ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య అతిథులు ప్రత్యేక పూజలు నిర్వహించి, దత్తాత్రేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం, ఎమ్మెల్యేలు ఆది, సత్యం మాట్లాడుతూ... శాశ్వత బ్రిడ్జి నిర్మాణం



కోసం కృషి చేస్తామని, వరదవెల్లిని పర్యాటక కేంద్రంగా రూపొందిస్తామని, శ్రీ దత్తాత్రేయ స్వామివారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



# పలు సమస్యల పట్ల ఆర్టీసి రిటైర్‌మెంట్ కార్మికుల సమావేశం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*



తెలంగాణ ఆర్టీసీ రిటైర్‌మెంట్ కార్మికులు ఆదివారం గవర్నమెంట్ హైస్కూల్ గ్రౌండ్ లో సంఘం అధ్యక్షులు ఆర్. చారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రిటైర్‌మెంట్ కార్మికులకు ఆర్టీసీ మేనేజ్‌మెంట్ చేస్తున్న నష్టాలను, ఆఫీసులలో జరుగుతున్న అవకతవకలను కార్మికులు వివరించారు. అయ్యార్ పింఛన్ ఇంకా అమలు కావడం లేదని, కార్మికులు ఆందోళన చెందుతున్నారని, అయ్యార్ పింఛన్ అధికారులు పట్టించుకోవడం లేదని, రిటైర్‌మెంట్ కార్మికులకు అందాల్సిన బెనిఫిట్స్ అమలు కావడం లేదని అన్నారు. రిటైర్‌మెంట్ కార్మికులకు సూపర్ లగ్జరీ బస్సులలో ఉచిత ప్రయాణం అమలు చేయాలని, మేనేజింగ్ డైరెక్టర్ ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. వృద్ధులమైన రిటైర్‌మెంట్ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్, ముఖ్య సలహాదారుడు కనకయ్య, ట్రెజరర్ పాండారి, మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, ఇవిఆర్ నర్సయ్య, ప్రభాకర్ రెడ్డి, మొగులయ్య, వైకే స్వామి, ఆర్ఆర్ పతి, మండల కనకయ్య, రిటైర్‌మెంట్ కార్మికులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రులకు సన్మానం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*



ఉన్నత స్థానాలకు ఎదిగిన బాల్య మిత్రులు బత్తిని శ్రీరామాంజనేయులు, అనగోని సదానందం గౌడ్ లను ఆదివారం హుజురాబాద్ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో మిత్రులు ఘనంగా సన్మానించారు. హుజురాబాద్ కు చెందిన బత్తిని శ్రీరామాంజనేయులు హన్మకొండ జిల్లా టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులుగా, అనగోని సదానందం గౌడ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ గా నియమితులైన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. వారి వారి రంగాల్లో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు చింత శ్రీనివాస్ గౌడ్, దేవరకొండ సంతోష్, పరాంకుశం కిరణ్ కుమార్, ఇజిగిరి సమ్మయ్య, చింతల రమేష్, ఎండి. చాంద్, భూసారపు వెంకటేశ్వర్లు, నల్ల సురేందర్, మంచికట్ల సమ్మయ్య తదితరులు ఉన్నారు.

# మోడీ ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

## - సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.గోవర్ధన్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

కేంద్రంలోని మోడీ ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.గోవర్ధన్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదరి ్శ ఎం.శ్రీనివాస్ అన్నారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల జనరల్ బాడీ సమావేశం గోదావరిఖనిలోని స్నేహ సాహితి గ్రంథాలయంలో పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ, మేకల రామన్న అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో విప్లవకార్ల ఐక్యత కోరుకునేది సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అని, 2013లో విప్లవ రాజకీయ సైద్దాంతిక రాజకీయ విబేధాల వలన పార్టీ రెండుగా చీలిపోయిందని, దాని వల్ల దేశ ప్రజలకు చాలా నష్టం జరిగిందని, దాని వెలుగులోనే సమీక్షించుకొని రెండు న్యూడెమోక్రసీ పార్టీలు ఏకం కావాలని నిర్ణయించాయని, ఆ వెలుగులోనే రెండు పార్టీలో కలవబోతున్నాయని వారన్నారు. ఇక్కడున్న విప్లవకారులందరూ ఐక్యమై పేద ప్రజల, శ్రామికుల విముక్తి కోసం పాటుపడాలని, విప్లవ పార్టీల ఐక్యతతోనే నూతన ప్రజాస్వామ్య విప్లవం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.రాజేశం, ఈసంపల్లి రాజేందర్, గుండేటి మల్లేష్, పుట్టపాక స్వామి, చింతల శేఖర్, ప్రసాద్, దేవయ్య, పద్మ, సంపత్, వంద మంది సభ్యులున్నారు.



# సామాజిక సేవలో ముందు నిలుస్తున్న రామగుండం లయన్స్ క్లబ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సామాజిక సేవలో గత 50 ఏళ్లలో జిల్లా, రాష్ట్ర స్థాయి లయన్స్ క్లబ్లకు ధీటుగా రామగుండం లయన్స్ క్లబ్ సభ్యులు ముందు భాగాన నిలుస్తున్నారని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ నడిపల్లి వెంకటేశ్వర్ రావు అభినందించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో ఆదివారం పలు ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా గవర్నర్ నడిపల్లి వెంకటేశ్వర్ రావు అధికారిక పర్యటనలో భాగంగా రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లికార్జున్, సెక్రటరీ ఎల్లప్ప, ట్రెజరర్ పి.గోవర్ధన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం స్టడీ చేర్స్, ప్యాడ్స్ పంపిణీ చేశారు. దివ్యాంగుడికి ట్రై సైకిల్, మహిళల అభివృద్ధికి తోడ్పాటుగా ఇద్దరు మహిళలకు కుట్టు మిషన్లు, పేద విద్యార్థికి గవర్నర్ చేతుల మీదుగా సైకిల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినేట్ సభ్యులతోపాటు మాజీ డిస్ట్రిక్ గవర్నర్ ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, జోన్‌చైర్మన్ కె.రాజేందర్, సీనియర్ సభ్యులు మేడిశెట్టి గంగాధర్, శరత్ బాబు, వెంకట్ రెడ్డి, తిలక్ చక్రవర్తి, తానిపర్తి గోపాల్ రావు, మనోజ్ కుమార్ అగర్వాల్, బంక రామస్వామి, గుండ వీరేశం, గుగ్గిళ్ల రవీంద్ర చారి, కోలేటి శ్రీనివాస్, బిక్షపతి, సురేష్, రమణయ్య, సారయ్య, పోకల ఆంజనేయులు, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, మహిళా లయన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎస్పి పూడిక తీయించి చివరి ఆయకట్టు వరకు సాగునీరు

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఎస్ఆర్ఎస్పి కాలువ పూడిక తీయించి పెద్దపల్లి, కాల్వశ్రీరాంపూర్‌లోని చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. ఆదివారం పెద్దపల్లి శివారు బందారుకుంట ప్రాంతంలో ఉన్న ఎస్ఆర్ఎస్పి డి 83/22ఆర్ నుంచి కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఇదులాపూర్ వరకు ఉన్న 83 కాలువను స్థానిక నాయకులు, ఎస్ఆర్ఎస్పి అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డి 83/22ఆర్ ఎస్ఆర్ఎస్పి కాలువలో అక్కడక్కడ పూడికతో నిండిపోయిందని, ఈ కాలువ పూడికను తొలగించడంతోపాటు కాలువ ఎక్కడెక్కడ కొంత డ్యామేజీ ఉన్న చోట్ల మరమ్మత్తులు చేయడం జరుగుతుందని అన్నారు. రాబోయే వేసవిలో ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్ట్ చివరి ఆయకట్టు ప్రాంతాలకు కాల్వ మరమ్మత్తులు చేయించి పంటలకు సాగునీరు అందించడం జరుగుతుందని అన్నారు. గత వేసవిలో కాల్వ శ్రీరాంపూర్ మండలం జాఫర్‌ఖాన్‌పేట శివారులో ఎస్ఆర్ఎస్పి కాలువ పూడికతో నిండిపోగా, స్వయంగా ఎక్స్వేటర్ సహాయంతో సుమారు మూడు కిలోమీటర్ల మేర గుర్రంపల్లి శివారు ఎస్ఆర్ఎస్పి కాలువ పూడిక తీయించడం జరిగిందని అన్నారు. కాలువ పూడిక తీయడంతోపాటు కాలువకు ఉన్న డ్యామేజీకి మరమ్మత్తులు త్వరగా చేపట్టాలని ఎస్ఆర్ఎస్పి అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎస్పి అధికారులు, మాజీ ఎంపిపి సారయ్య గౌడ్, మాజీ వైస్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, సింగల్ విండో చైర్మన్లు నర్సింహా రెడ్డి, రామిడి తిరుపతి రెడ్డి, ఎనగందుల ప్రదీప్, బూతగడ్డ సంపత్, ఆరె సంతోష్, గజానవేణి సదయ్య, తూముల సుభాష్, ఉప్పు రాజు, కలవేణి మహేందర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులున్నారు.

## ఆలరించిన ఫోక్ డ్యాన్స్ పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో డ్రీం జూనియర్ కాలేజీ సౌజన్యంతో స్పందన మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోక్ డ్యాన్స్, జిల్లా స్థాయి రెండవ డ్రాయింట్ పోటీలు ఆలరించాయి. జిల్లా నలుమూలల నుంచి 18 పాఠశాలలకు చెందిన సుమారు 800 మంది విద్యార్థినీ, విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, రాష్ట్ర నాయకులు విజయానంద్, టంగుటూరి రాజయ్య, మాటేటి సంజీవ్, ఉమా మహేశ్వర్, జాయింట్ సెక్రటరీ కుమార్, వెంకట్ రెడ్డి, రామ్మూర్తి, పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్, పోషకులు నరసింహా రావు తదితరులున్నారు.

## పెద్దపల్లి, మంథనిలలో త్వరలో పోలింగ్ బూత్ కమిటీలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

రామగుండం అసెంబ్లీలో బీజేపీ పోలింగ్ బూత్ కమిటీ ఎన్నికలు ఇప్పటికే ప్రారంభించామని, త్వరలో పెద్దపల్లి, మంథనిలలో పోలింగ్ బూత్ కమిటీలు వేయనున్నామని బీజేపి జిల్లా ఎన్నికల పరిశీలకులు అయ్యన్నగారి భూమన్న తెలిపారు. బీజేపి పెద్దపల్లి జిల్లా కార్యాలయంలో ఆయన పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గంకు సంబంధించిన సాధారణ సభ్యత్వం, క్రియాశీల సభ్యత్వం జాబితాలు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల వారిగా కమిటీలు వేయాలని రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు జిల్లాలోని 838 పోలింగ్ బూత్‌లలో అధ్యక్ష, కార్యదర్శులతోపాటు 31 మంది సభ్యులతో కమిటీలు ఎన్నుకున్నామని, ప్రజాస్వామ్య పద్ధతిలో పారదర్శకంగా ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయనున్నామని, మహిళలకు ఎస్సీ, ఎస్టీలకు తగిన భాగస్వామ్యం కల్పించనున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లా సభ్యత్వ ప్రభారి ఆరుమాళ్ల పోచం, బిజెపి జిల్లా ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారులు క్యాతం వెంకట రమణ, పొల్సాని సంపత్ రావు, పార్టీ మండల అధ్యక్షులు, ఇన్‌ఛార్జిలు తంగెడ రాజేశ్వర్ రావు, శ్రీనివాస్ యాదవ్, రాజగోపాల్, వేముల రాజన్న, శ్రీకాంత్, కారంగుల శ్రీనివాస్, ఒల్లె తిరుపతి యాదవ్, సంపత్, నాగరాజు, కందుల శ్రీనివాస్, నల్లవేణి శంకర్, చర్లపల్లి రాజు, అనిల్ రావు, కారంగుల నవీన్, తిరుపతి తదితరులున్నారు.

## టిపియుఎస్ జిల్లా కార్యాలయం ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త.

పాలకుర్తి మండలం బసంతనగర్ మెయిన్ రోడ్డులో టోల్ ప్లాజా, జిడి నగర్ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం (టిపియుఎస్) పెద్దపల్లి జిల్లా కార్యాలయం, మ్యారేజ్ బ్యూరో కార్యాలయం ప్రారంభోత్సవం ఆదివారం జరిగింది. తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య ఈ సందర్భంగా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు పద్మశాలి వధూవరుల రిజిస్ట్రేషన్ నమోదు చేయబడుతుందని, జిల్లాలోని పద్మశాలీలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని అన్నారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బసంతనగర్ కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగి బూర్ల వెంకటేష్ ఉత్తమ ఉద్యోగిగా సత్కారం పొందినందుకు అభినందిస్తూ చేనేత శాలువాతో గనంగా సన్మానించి, మార్కండేయ దేవుని చిత్ర పటం, సన్మాన ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, ఉపాధ్యక్షులు తాటిపాముల రమేష్, సహాయ కార్యదర్శులు వేముల సతీష్ కుమార్, కన్నం తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాటిపాముల దత్తాద్రి, ప్రాథమిక సభ్యులు బూర్ల వెంకటేష్, ఆడెపు వెంకటేశ్వర్లు, తాటిపాముల కిషన్, తాటిపాముల తిరుపతి, లక్ష్మణ్, పృథ్వీరాజు, బూర్ల రవీందర్, చింతకింది కనకయ్య, కన్నం వెంకటేష్, తాటిపాముల తిరుపతి, ఆడెపు రాజేశం, బూర్ల వేణుగోపాల్, తాటిపాముల పోషాలు, చింతకింది శ్రీనివాస్, నామని మల్లేష్, ఆడెపు రామకృష్ణ, బూర్ల సందీప్, సీనియర్ కార్పొరేటర్ కొలిపాక సుజాత మల్లయ్య, కుడికాల రవి, మారుతి తదితరులున్నారు.

## పకడ్బందీగా గ్రూప్ 2 పరీక్షలు

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో గ్రూప్ 2 పరీక్షలు పకడ్బందీగా జరుగుతున్నాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 18 పరీక్ష కేంద్రాల్లో ఆదివారం జరిగిన గ్రూప్ 2 పరీక్షల్లో 9018 మంది అభ్యర్థులకు గాను ఉదయం సెషన్‌కు 4410 మంది హాజరు కాగా, 4608 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, మధ్యాహ్నం పరీక్షకు 4450 మంది అభ్యర్థులు హాజరు కాగా, 4568 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు.

# పెద్దపల్లి వార్త



## 17న గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 17న గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలను నిర్వహించనున్నట్లు ఇంటర్ డినామినేషన్ పాస్టర్స్ ఫెలోషిప్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డిలైట్‌లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య ప్రసంగీకులుగా క్రీస్తు జ్యోతి మినిస్ట్రీస్ వరంగల్ వ్యవస్థాపకులు రేవ పాల్సన్ రాజు, డైరెక్టర్ జయ ప్రకాష్‌లు వ్యవహరిస్తారని తెలిపారు. ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజఠాకూర్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణలు హాజరవుతారని తెలిపారు. మంగళవారం సాయంత్రం జరిగే ఈ కార్యక్రమానికి క్రైస్తవులు, విశ్వాసులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. పూర్తి వివరాలకు కో ఆర్డినేటర్లు ఆర్.జిమ్మిబాబు, దయానంద్ గాంధీ, విలాసాగరపు శ్రీనివాస్‌లను సంప్రదించాలని కోరారు.

## 499 మంది గ్రూప్ 2 అభ్యర్థుల డుమ్మా

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

ఆదివారం జరిగిన గ్రూప్‌టు పరీక్షలు పట్టణం లో ప్రశాంతంగా జరిగాయి. పట్టణంలోని శ్రీవాణి జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన గ్రూప్ 2 పరీక్షకు 480 మందికి గాను 171 మంది హాజరు కాగా 309 మంది అభ్యర్థులు డుమ్మా కొట్టారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 384 మందికి గాను 194 మంది హాజరుకాగా 190 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రూప్ టు ఎగ్జామ్ సెంటర్ కు గోదావరిఖనికి చెందిన అభ్యర్థి 9 నిమిషాలు ఆలస్యంగా రావడంతో పరీక్ష కేంద్రానికి అనుమతించలేదు. సిఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు . అలాంటి సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

## హ్యూమన్ రైట్స్ క్రూసడర్ 2024 అవార్డు అందుకున్న డాక్టర్ చెమన్ సింగ్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కుమ్మరి కుంటకు చెందిన డాక్టర్ చెమన్ సింగ్ కు ప్రతిష్టాత్మకమైన హ్యూమన్ రైట్స్ క్రూసడర్ అవార్డు 2024 దక్కింది. ఐక్యరాజ్యసమితి అనుబంధ ఇంటర్నేషనల్ కమిషన్ ఆఫ్ కల్చర్ అండ్ డిప్లమాటిక్ రిలేషన్ వివిధ రంగాల్లో కృషి చేసే మానవతా విలువలతో కూడిన నిపుణులకు అందించే ఈ అవార్డు డాక్టర్ చెమన్ సింగ్ కి దక్కడం పట్ల కుమ్మరికుంట వాసుల్లో ఆనందం వెల్లి విరిసింది.పలు రంగాలలో పనిచేసే మొత్తం తొమ్మిది మందిలో ఆల్టర్నేటివ్ మెడిసిన్ విభాగంలో కమిటీ డాక్టర్ చెమన్ సింగ్ ను ఎన్నిక చేయడం గమనార్హం.ప్రస్తుతం హైదరాబాదులో వైద్యుడిగా కొనసాగుతున్న డాక్టర్ చెమన్ ప్రముఖ కవి,రచయితగా కూడా సుపరిచితం.వైద్యరంగంలో సైడ్ ఎఫెక్ట్ లేకుండా దీర్ఘకాలిక వ్యాధులను నయం చేయడంలో కృషి చేస్తున్న డాక్టర్ చెమన్ కు గతంలో జర్మనీ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను అందించింది. గతంలో రెండు సార్లు బెస్ట్ డాక్టర్ అవార్డులను పొందారు.కవిగా, రచయితగా ఇటు సాహిత్య రంగంలోనూ తనదంటూ ముద్రవేసిన చెమన్ పలు పుస్తకాలతో పాటుగా పత్రికల్లో అనేక వ్యాసాలు రాశారు.సాహిత్య రంగంలోనూ ఆయన పలు రాష్ట్రస్థాయి,జాతీయస్థాయి అవార్డులు అందుకున్నారు.ఈ నెల 15వ తేదీన చెమన్ తో పాటుగా వివిధ రంగాలకు చెందిన మొత్తం తొమ్మిది మంది ప్రముఖులు అందుకోబోతున్న ఈ అవార్డు ప్రధాన ఉత్సవానికి ముఖ్యఅతిథిగా కౌన్సిల్ జనరల్ రిపబ్లిక్ ఆఫ్ మడగాస్కర్ అరవింద్ కుమార్ దండెమూడి,అతిథులుగా అమెరికాకు చెందిన ఎలిజ్ ఉటేరిన్,ఇంటర్నేషనల్ ఇమిగ్రేషన్ యు ఎస్ ఏ కావేటి శ్రీనివాసరావు మొదలైన వారు హాజరవుతారు.

## శ్రీ భగవద్గీత జ్ఞాన మందిరంలో నేటి నుండి ధనుర్మాస ఉత్సవాలు

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

జమ్మికుంట పట్టణంలోని శ్రీ భగవద్గీత జ్ఞాన మందిరంలో గత 34 సంవత్సరాల నుండి ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సంవత్సరం సోమవారం తేది 16.12.2024 నుండి తేది 14.01 .2025 వరకు ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముక్కోటి ఏకాదశి రోజు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం, కుడారై పాయస నివేదన, గోదా రంగనాయకుల కళ్యాణం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ప్రతిరోజు ఉదయం పాశురాలు, కృష్ణాష్టోత్తరం, గోదాదేవి అష్టోత్తరం, తదనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## గ్రామాలలో బిజెపి జెండా ఎగరవేస్తాం


-- బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో అత్యధికంగా సభ్యత్వ నమోదు చేసి పోలింగ్ బూత్ కమిటీల నియామకంలో భాగంగా ఆదివారం జమ్మికుంట మండలంలోని మాచనపల్లి, పెద్దంపల్లి గ్రామాలలో బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బిజెపి పోలింగ్ బూతు అధ్యక్షులుగా 191 - పొలసాని సంపత్ రావు, 192 - గాండ్ల శ్రీనివాస్, 193 - వీర్ల సాంబమూర్తి, 195 - కేశిరెడ్డి రాజిరెడ్డి లను మండల ఎన్నికల అధికారి అలుగువెల్లి సమ్మిరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దొంతరవేణ రమేష్ యాదవ్, తదితర నాయకుల సమక్షంలో కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆకుల రాజేందర్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలను ప్రజలకు వివరిస్తూ రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని, అందుకు అనుగుణంగా కార్యకర్తలు కష్టపడి పనిచేసి బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు.

## ఘనంగా బాల్య మిత్రుల ఐదవ వార్షికోత్సవ ఆత్మీయ సమ్మేళనం

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*



జమ్మికుంట జడ్పీ ఉన్నత పాఠశాల పదవ తరగతి 1983 - 84 బ్యాచ్ బాల్యమిత్రుల ఐదవ వార్షికోత్సవ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి చదువుకొని 40 సంవత్సరాలు అవుతున్న శుభ సందర్భంలో కలుసుకున్న బాల్య మిత్రులు ఆటపాటలతో ఆనందంగా గడిపారు. గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఐదు సంవత్సరాలలో బాల్య మిత్రుల సేవా సమితి ఆధ్వర్యంలో కరోనా సమయంలో ఆహార పొట్లాల పంపిణీ, ఇల్లందకుంట రామాలయం బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని, సామాజిక కార్యక్రమాలను ముందుందు నిర్వహించేందుకు నిర్ణయించుకున్నామని బాల్యమిత్రుల సేవా సమితి సమావేశంలో నిర్ణయించారు. సమ్మేళనంలో నూతన బాల్యమిత్రుల సేవాసమితి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా ముకిరాల సంపత్ రావు, కో కన్వీనర్ గా మంద వెంకటరెడ్డి, కోశాధికారిగా గుండా సురేందర్, ఆర్గనైజర్ గా బత్తిని సాంబయ్య, వట్టపల్లి ప్రకాష్, వాసుదేవరెడ్డి, గౌరవ సలహాదారుడుగా గుడిమల్ల బలరాం, సహాయ సలహాదారుడుగా రావికంటి అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఏబీవీపీ హైదరాబాద్ సిటీ జాయింట్ సెక్రటరీగా జగిత్యాల వాసి కరండ్ల ఆదిత్య

*జగిత్యాల టౌన్ ప్రభాత వార్త*

హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ మహాసభలు ఈ నెల 10వ నిర్వహించారు. దీంట్లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివిధ ఏబీవీపీ కళాశాల కమిటీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఇందులో భాగంగా జగిత్యాల నగరానికి చెందిన కరండ్ల ఆదిత్యని హైదరాబాద్ సిటీ జాయింట్ సెక్రటరీగా ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి నియమించారు. ఆదిత్య ప్రస్తుతం నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల లో 2వ సంవత్సరం చదువుతున్నాడు, విద్యార్థి నాయకుడిగా ఆదిత్య, నగర్ కేంద్రంగా అనేక ఉద్యమాలు నిర్వహించాడు.. ఎల్లప్పుడూ విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న కరండ్ల ఆదిత్యకు హైదరాబాద్ సిటీ జాయింట్ సెక్రటరీ బాధ్యత రావటంతో సిటీ అధ్యక్ష కార్యదర్శి తో పాటుగా, జగిత్యాలకి చెందిన ఏబీవీపీ పూర్వ నాయకులు అన్నల్ దాస్ మురళి,, మ్యాన మహేష్, బోనగిరి దేవయ్య, ముదుగంటి రవీందర్ రెడ్డి, రాజు, సంపూర్ణ చారి, కరండ్ల మధుకర్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు అభినందించారు. తన నియమకాం పట్ల సహాయపడిన ఏబీవీపీ రాష్ట్ర శాఖకి ఆదిత్య ధన్యవాదములు తెలిపారు.

## ఆదాయపు పన్ను మినహాయింపులు ఇవ్వాలి

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కు తపస్ వినతిపత్రం**

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త ...** ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆదాయపు పన్ను మినహాయింపులు ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా శాఖ కోరింది ఈ మేరకు ఆదివారం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ను కరీంనగర్ లోని తన నివాసంలో కలిసి వినతి పత్రం.. సమర్పించారు.. రూ 7 లక్షల వరకు పూర్తిస్థాయి పన్ను మిన హాయింపునిస్తూ ప్రస్తుతమున్న 10 / 20/ 30.శాతం పన్ను స్లాబ్ రేట్లను మార్చాలని వారు విజ్ఞప్తి చేశారు దీర్ఘకాలికంగా పన్ను స్లాబు రేట్లలో మార్పు చేయకపోవడం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర నిరాశకు గురవు తున్నారన్నారు..ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ సంబంధిత మంత్రి తో మాట్లాడుతానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య.. బోయినపల్లి ప్రసాద్ రావు.. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఐల్నేని నరేందర్ రావు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒడ్నాల రాజశేఖర్.. రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల వెంకట రమణారావు..కత్తి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

## కొడుకులకు, కోడళ్ళకు కౌన్సిలింగ్

*జగిత్యాల టౌన్ ప్రభాత వార్త డిసెంబర్ 15:*

కన్న తల్లి,దండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులు ,కోడళ్లకుతెలంగాణ ఆల్ సీనియర్ సిటిజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ,బాగోగులుచేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు ఆ కొడుకులు,కోడళ్లను ఆ తల్లిదండ్రుల అభ్యర్థన పై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై అవగాహన కల్పించి,తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే ట్రిబ్యునల్ అధికారి అయిన ఆర్డీవో 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో,బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేశారు.జిల్లా కేంద్రానికి చెందిన కురపటి బుచ్చమ్మను ఆమె పెద్ద కుమారుడు ,పెద్ద కోడలు,చిన్న కొడుకు,చిన్న కోడలు పోషించక వేధింపులకి గురి చేస్తున్నారని ,పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెంది జగిత్యాల పట్టణంలో నివసిస్తున్న వృద్ధ తల్లిదండ్రులు రామేటి పోశెట్టి, సులోచన లను జగిత్యాల లోనే వివిధ వృత్తులు చేసుకుంటున్న ఇద్దరు కుమారులు,కోడళ్లు నిరాదరిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని , జిల్లా కేంద్రానికే చెందిన జాడిమల్ల కమలమ్మను ఆమె ఇద్దరు కూతుళ్లు పోషించడం లేదనే కారణంగా సీనియర్ సిటిజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కు ఫిర్యాదు చేయడంతో అసోసియేషన్ ప్రతినిధులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో గౌరిశెట్టి విశ్వనాథం,వి.ప్రకాష్ రావు,బొల్లం విజయ్ , కరుణ,ఎం.డి.యాకూబ్ తదితరులు ఆ కనికరం లేని కొడుకులు,కోడళ్లకు కౌన్సెలింగ్ ఇవ్వడం తో వారు ఆ తల్లిదండ్రులను పోషిస్తామని,లేకుంటే తమపై చట్ట ప్రకారము ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో కు కేసు దాఖలు చర్యలు తీసుకోవాలని స్టాంపు కాగితం పై ఒప్పంద పత్రం నోటరీ ధ్రువీకరణతో రాసిచ్చారు.

## యూత్ ఉపాధ్యక్షున్ని సన్మానించిన ప్రణవ్

*వీణవంక, ప్రభాత వార్త:*



కరీంనగర్ జిల్లాలో ఇటీవల జరిగిన కాంగ్రెస్ యువజన సంఘాల ఎన్నికల్లో వీణవంక మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పోతరవేన సతీష్ ఎన్నికయ్యాడు. ఆదివారం హుజురాబాద్ లో నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ను సతీష్ కలువగా శాలువాతో సన్మానించి, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

## గ్రామాభివృద్ధి కై ప్రణవ్ కు వినతి పత్రం అందజేసిన నాయకుడు

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మద్దుల ప్రశాంత్ తన గ్రామంలోని త్రాగు నీటి కై మినరల్ వాటర్ ప్లాంట్, సిసి రోడ్డు ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి గ్రామాభివృద్ధికి సహకరించాలని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ కు ఆదివారం వినతి పత్రం అందజేశారు.ఆయన వెంట వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు పోతరవేన సతీష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్2 పరీక్షలు ప్రారంభం

**..పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్2బి పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి. జిల్లాలోని కోరుట్లలో అరుణోదయ కాలేజ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పాటు జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ కాలేజ్ , జేఎన్టీయూ కళాశాలను ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆదివారం ఉదయం సెషన్ లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 10,907 మంది అభ్యర్థులకు గాను, 5274 మంది హాజరు కాగా, 5633 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.

## ఘనంగా మధుయాష్కి గౌడ్ జన్మదిన వేడుకలు

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

జగిత్యాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో మాజీ ఎంపీ పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు

# ఘనంగా శ్రీ మోహిని కుంట మల్లికార్జున స్వామి కళ్యాణం

### స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్

చందుర్తి,డిసెంబర్15: ప్రభాతవార్త:



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ మోహిని కుంట మల్లికార్జున స్వామి కళ్యాణం ఆదివారం కన్నుల పండువగా, అత్యంత ఘనంగా జరిగింది, ప్రతి సంవత్సరం పౌర్ణమి రోజున స్వామి వారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించడం అనవాయతిగా వస్తుంది, కళ్యాణం సందర్భంగా వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు, మోహిని కుంట మల్లికార్జున స్వామి వారి కళ్యాణం ప్రతి ఏటా నిర్వహించడం శుభ పరిమాణం అన్నారు. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలన్నారు, ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. స్వామి వారి కల్యాణ మహోత్సవానికి తనను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఇక్కడ ఆలయ కమిటీ చైర్మన్ గంగాధర్, రుద్రంగి ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, చందుర్తి సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంంటి రామస్వామి, నాయకులు కాసారపు మల్లారెడ్డి, బైరగోని రమేష్, మరాటి మల్లిక్, పొద్దుపొడుపు లింగారెడ్డి, మ్యాకల గణేష్, పులి సత్యం గౌడ్, ముస్కు ముకుంద రెడ్డి, వెంకటేశం గౌడ్,రొండి రాజు,గోట్టే ప్రభాకర్,దారం చంద్రం, శ్రీమన్నారాయణ ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు,

# వేములవాడ వార్త

## రాజన్న క్షేత్రానికి పోటెత్తిన భక్తజనం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. ఆదివారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. 35వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## పట్టుబట్టాడు... కొలువుకొట్టాడు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో నివాసముండే నిరుపేద కుటుంబానికి చెందిన చెన్నాల రాకేష్ సెంట్రల్ ఇండస్ట్రీయల్ సెక్యూరిటీ ఫోర్స్ లో ఉద్యోగం సాధించాడు. చెన్నాల లచ్చిరెడ్డి రాధా దంపతుల కుమారుడు చెన్నాల రాకేష్ వేములవాడకు చెందిన యువ ఫౌం డేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొంది స్టాఫ్ సెలక్షన్ జనరల్ డ్యూటీ విభాగంలో సెంట్రల్ ఇండస్ట్రీయల్ సెక్యూరిటీ ఫోర్స్ లో ఉద్యోగం సాధిం చాడు. రాకేష్ ఉద్యోగం రావడం పట్ల చెన్నాల లచ్చి రెడ్డి రాధా దంపతులు సంతోషం వ్యక్తం చేశారు. రాకేష్‌ను గ్రామస్తులు అభినందించి, ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరి దిలీప్ కుమార్, ఆకుల చిన్న చంద్రం, బొల్లాం శ్రీనివాస్, ఇడ్ల సత్తయ్య, తోట్ల బాబు, పుల్కం మల్లేశం, మంద రెడ్డి, తిక్కల రాజు, జింక సుధాకర్, జింక రాజేందర్ తదితరులున్నారు.

## శీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత ఒలంపియాడ్ టెస్ట్

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త



భారతదేశం గర్వించ దగిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి 22 డిసెంబర్ ను పురాష్కరించు కొని, గణితం పట్ల విద్యార్థులలో ఆసక్తిని పెంపొందించడానికి మరియు వారి ప్రతిభను ప్రోత్సహించడానికి, స్థానిక జ్యోతి ఐటి అకాడమి లో గణిత ఒలంపియాడ్ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఇందులో వివిధ పాఠశాల లకు చెందిన దాదాపు2000 పై చిలుకు విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఇంత ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ప్రతి సంవత్సరం జగిత్యాల ప్రాంతములోని జ్యోతి పాఠశాల లో రాయడం గర్వకారణం. ఈ పరీక్ష లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 25000రూపాయల నగదు బహుమతి తో పాటు 50మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమానాలనుకూడా అందివ్వడం జరుగుతుంది.ఈ పరీక్ష గణిత శాస్త్రంలో విద్యార్థుల సృజనాత్మకత, తార్కిక ఆలోచన మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలను పరీక్షిస్తుంది. .. విద్యార్థులలో గణితం పట్ల ఆసక్తి పెరుగుతుంది. .. గణిత సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలు మెరుగుపడతాయి. అని అలాగే జగిత్యాల పట్టణం లోనే విలువల తో కూడిన విద్యను అందిస్తూ సమాజాభివృద్ధికి తోడ్పాటు ను అందించడం కోసం ప్రతిభా వంతులైన ఉపాధ్యాయులచేత భోధన చెబడుతున్న ఏకైక పాఠశాల జ్యోతి పాఠశాల అనిపాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్ రావు గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, మోనిక రావు, అజిత రావు గార్ల తో పాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా మధుయాష్కీ జన్మదిన వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



మాజీ ఎంపీ, టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుర్ర రవితేజ గౌడ్ ఆధ్వర్యలో వేములవాడ పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి వేములవాడ చారిటుబల్ ట్రస్ట్ సహకారంతో గుడి వద్ద అన్నార్తులకు, పేదలకు పండ్లు పంపిణీ చేసి, అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా అక్షయ పాత్ర లారా ఫౌండేషన్ సహకారంతో వేములవాడలోని పలు ఏరియాల్లో భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, విశాల్, వివేక్, ట్రస్ట్ నిర్వహకులు మధు మహేష్, సభ్యులు నాగుల చంద్రశేఖర్, మహమ్మద్ అబ్దుల్ రఫీకక్, పాత సంతోష్, పొలాస రాజేందర్, నంది సాయికుమార్, సిన్నస్ ముబారిక్ తదితరులున్నారు.

## ఘనంగా మల్లన్న స్వామి జాతర ఉత్సవాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలం మల్లన్న పేటలో జరుగుతున్న శ్రీ మల్లి ఖార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారికి పూలతో అలంకరించి అర్చకులు రాజేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు నాలుగవ ఆదివారం సందర్భంగా జాతర ఉత్సవాలు భక్తులతో పోటెత్తింది.వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన అశేష భక్తజనంతో జాతర పరిసర ప్రదేశాలు కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా బెల్లంపా నకంతో వండిన బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి తమ ఇష్ట దైవానికి భక్తులు బోనాలను సమర్పించారు. అనంతరం క్యూలైన్‌లో వెళ్లి గర్భగుడిలోని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో మల్లన్న పట్నాలు వేయించి మొక్కులు చెల్లించు కున్నారు.దర్శనానికి ఇతర మొక్కులకు విక్రయించిన టికెట్ల ద్వారా ఆలయానికి రూ.96 వేల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో విక్రమ్ గౌడ్, ఫౌండర్ ట్రస్టీ కొండూరి శాంతయ్య తెలిపారు.ధర్మపురి సీసీఐ సి ఐ శ్రీనివాస్, గొల్లపల్లి, బుగ్గారం,వెల్గటూర్ ఎస్ ఐ లు చిర్ర సతీష్,శ్రీధర్ రెడ్డి,ఉమాసాగర్ లు బందోబస్తు నిర్వహించారు మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఆధ్వర్యంలో నల్ల శ్యామ్ కు సన్మానం

జగిత్యాల రూరల్:

మండలంరూరల్ గ్రామం లక్ష్మి పూర్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వ ర్యంలో జగిత్యాల జిల్లా దళిత్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్ గాఎన్నికైన నల్ల శ్యామ్ ను లక్ష్మీపూర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు సన్మానించారు ఇట్టి కార్యక్రమంలోలక్ష్మీపూర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు భూపెల్లి రాజేష్ మాజీ సర్పంచ్ చెరుకు జాన్ మాజీ సర్పంచ్ గర్వంద గంగన్న ఆదర్శ బలహీన వర్గాల సంఘం అధ్యక్షుడు షేక్ హబీబ్ సంఘ సభ్యులు గుండ బాలయ్య గుండా రమేష్ పూదరి బుచ్చన్న దొంతుల భాస్కర్ లక్కం స్వామి నక్క నరసయ్య గిద్దెనాగరాజ్ లక్కం గట్టయ్య దాసరి ఇమ్మానియేల్ లక్కం హనుమంతు లక్కం పవన్ తదితరులు పాల్గొన్నారు



## రుద్రంగిలో భవన నిర్మాణ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి సిఎస్సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఆదివారం కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో భవన నిర్మాణకార్మికుల కొరకు 19 రకాల టెస్టులు చేసి 50 రకాల ఫలితాలు పొందుతామన్నారు. కార్మికుల బరువు, ఎత్తు, బీపీ, షుగర్, కంటి, దీర్ఘకాలిక నొప్పులు, అల్సర్, థైరాయిడ్, క్యాన్సర్, లివర్ ఫంక్షన్, గుండెకు సంబంధించి ఈసీజీ, రక్త పరీక్షలు, యూరిన్ టెస్టు వంటి పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకొని వ్యాధి పట్ల ముందు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదన్నారు. ప్రతి ఒక్క కార్మిక కుటుంబ సభ్యులు ఉచిత వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్తాత్రేయ జయంతి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..

జగిత్యాల జిల్లా కేంద్రం కృష్ణానగర్ లోని శ్రీ శిరిడి సాయిబాబా మంది రంలో దత్తాత్రేయ జయంతిని పురస్కరించుకొని గత వారం రోజుల నుండి 108 మంది భక్తులచే సామూహిక శ్రీ గురు చరిత్ర పారాయణం నిర్వహిం చారు.కార్యక్రమంలో అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, మారకైలాసం, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, టి. రవిచంద్ర, రామకృష్ణారావు, రామ్ కిషన్ రావు, గంగాధర్, మారుతీ రావు, శ్రీనివాస్ గౌడ్, రాజలింగం, మారుతి, తిరుపతి గౌడ్ మరియు భక్త బృందం పాల్గొన్నారు.

# ఐకేపీలో అవకతవలపై మంత్రి బాధ్యత వహించాలి

**మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్**

రామగిరి ప్రభాతవార్త :



మండలంలోని నాగేపల్లి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన అవకతవకలకు మంత్రి శ్రీధర్‌బాబే బాధ్యత వహించాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్ డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించి జరిగిన అవకతవకలకు సంబంధించిన ట్రక్ షీట్లను, వే బిల్లులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ... కొనుగోలు కేంద్రంలో ఉన్న కాంటాను ట్యాంపరింగ్ చేసి ఒక్కో బస్తాకు కిలో ఆరువందల గ్రాముల వడ్లను కాల్ చేసినట్లు శుక్రవారం నిర్ధారణ అయినా ఇప్పటి వరకు చర్యలు చేపట్టలేదన్నారు. రైతులు నేరుగా ఈ విషయాన్ని బయట పెట్టినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదంటే దీని వెనుక పెద్దల ఒత్తిడి ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. సీసీ తెచ్చిన వే బిల్లులో ఒక్కో లారీకి సుమారు ఆరు క్వింటాల్లు తేడా ఉన్నట్లు నిర్ధారణ జరిగిందని, మొత్తం వే బిల్లులు తీసుకురాకుండా దాటవేసున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో ఒక్క వడ్లగింజ కూడా అదనంగా తూకం వేయకుండా పకడ్బంధీగా అమలు చేస్తున్నామన్న మంత్రి శ్రీధర్‌బాబు ఈ దోపిడీకి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల నుండి సుమారు 200 క్వింటాల్లకు పైగా ధాన్యం దోపిడీకి గురైనట్లు పత్రికల్లో వార్తలు వచ్చినా, నేరుగా ఐకేపీ జిల్లాస్థాయి అధికారుల పరిశీలనలో తేలినా ఇప్పటి వరకు చర్యలు ఎందుకు చేపట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. మంత్రి మాటలు నమ్మి రైతులు నిర్రందిగా ఉంటే వారిని నిలువునా దోపిడీకి గురిచేసిన వారిని ఎందుకు ఉపేక్షిస్తున్నారని, రైతులకు జరిగిన నష్టాన్ని వెంటనే తిరిగి ఇప్పించి బాధ్యులపై చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఆయన వెంట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు శెంకేషి రవందర్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమారయాదవ్, మాజీ సర్పంచ్‌లు కొండవేన ఓదెలుయాదవ్, గాజుల ప్రసాద్, బుర్ర శంకర్‌గౌడ్, నాయకులు కాపురవేన భాస్కర్, దామెర శ్రీనివాస్, కొండవేన ప్రభాకర్, కొండవేన సుధాకర్ తదితరులు ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు దూరమవుతున్న సంక్షేమ ఫలాలు

**-పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి**

రామగిరి ప్రభాతవార్త:



భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు మాత్రమే లేబర్ కార్డు వర్తిస్తుందని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. రామగిరి మండల భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో స్వామి మాట్లాడుతూ... లేబర్ కార్డు ఉన్న కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలలో పెళ్ళికానుక 30 వేలు, మెటర్నటీ 30వేలు, ప్రమాద బీమా 6 లక్షలు, శాశ్వత అంగవైకల్యం 4 లక్షలు వస్తాయన్నారు. దీనిని ఆసరాగా చేసుకుని కొందరు బ్రోకర్లు, లేబర్ ఆఫీసర్లతో కుమ్మక్కై డిపార్ట్మెంట్ ఏజెంట్లమని చెప్పుకుంటూ ప్రతి ఇంటింటికి తిరుగుతూ మీరు ఏ పని చేసిన సరే డబ్బులు ఇస్తే మీకు లేబర్ కార్డు ఇస్తామని వారి దగ్గర నుండి డబ్బులు వసూలు చేయడం దినచర్యగా పెట్టుకున్నారు అని అన్నారు. అర్హులకు అందవలసిన సంక్షేమ పథకాలు అనర్హులకు అందుతున్నాయి అన్నారు. జిల్లాలో లేబర్ కార్డు అంటే మూడు పువ్వులు ఆరు కాయలు అనే చందంగా వ్యవహారం నడుస్తుందన్నారు. లేబర్ కార్డు ఇప్పిస్తామని మీ ఇంటికి మీ గల్లీలో కానీ ఎవరైనా వస్తే అలాంటి వారిని తరిమి కొట్టాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఏజెంట్లమని చలామణి అవుతున్న వారిని అధికారులు పట్టుకొని వారిపై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కే షరీఫ్, సురేష్, శంకర్, రాములు, మల్లయ్య, విష్ణువర్ధన్, సమ్మయ్య, సారయ్య, సంతోష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యల సాధనకై జరిగే బస్సు జాత కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

మంథనిరూరల్ ప్రభాతవార్త



మంథని సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 17న పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వస్తున్న ఆశ వర్కర్ల బస్సు జాతాను జయప్రదం చేయాలని ఆదివారం వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి జ్యోతి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆశా వర్కర్లకు హామీ ఇచ్చిన విధంగా 18 వేల రూపాయలు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని ,పిఎఫ్ ఈఎస్ఐ తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని, అధిక పని భారాన్ని తగ్గించాలని పెండింగ్ సర్వే బిల్లులను చెల్లించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర బస్సు జాత కార్యక్రమంలో మంథని మండలంలోని ఆశ వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బూడిద గణేష్, నాయకులు ఆర్ల సందీప్, అశోక్, మహేందర్, పాల్గొన్నారు.

## విటిసి లో 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు

రామగిరి ప్రభాతవార్త:



సింగరేణి వ్యాప్తంగా ఈనెల 9 నుండి 21 వరకు నిర్వహిస్తున్న 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని విటిసి ని భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ కోటిరెడ్డి, సభ్యులు పర్యటించారు. వారికి ముందుగా విటిసి అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ కోటిరెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో విధులు నిర్వహించే ఉద్యోగులకు ముందుగా విటిసి శిక్షణ నుంచే భద్రత, క్రమశిక్షణ పై అవగాహణ కల్పించడం జరుగుతుందని, అనుక్షణం భద్రతాతో విధులు నిర్వహించాలని అన్నారు. తదుపరి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విటిసిలో నేర్పినటువంటి భద్రతా నియమాలను పాటిస్తూ, అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం తనిఖీ బృందం సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజియం బండి సత్యనారాయణ, మేనేజర్ సుర్జిత్, ఎస్ఈ ఎ.శ్రీనివాస్, తనిఖీ బృందం సభ్యులు వి.ఎస్.ఇందా, జ్ఞాన సంబంధన్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీఎస్పీ జిల్లా అధ్యక్షులుగా బల్కం మల్లేష్ యాదవ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ లోని హోటల్ శివ సాయిలో బీఎస్పీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం హాజరై మాట్లాడుతూ... బీఎస్పీ అధినేత మాయావతి ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన బిఎస్పి ని బలోపేతం చేయాలని బహుజన రాజ్యాధికారం సాధించుకోవాలన్నారు. అనంతరం బీఎస్పీ జిల్లా అధ్యక్షులుగా బల్కం మల్లేష్ యాదవును, జిల్లా ఇంచార్జి గా చిర్ర శంకర్, జిల్లా ఉపాధ్యక్షులుగా బిరుదుల లక్ష్మణ్ ( న్యాయవాది) నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి సీనియర్ నాయకులు నక్క గంగాధర్, కొత్తూరి శంకర్, కల్లెపల్లి తిరుపతి, వేముల వంశీకృష్ణ, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## వోపా ఆధ్వర్యంలో పేద విశ్వబ్రాహ్మణులకు దుప్పట్ల పంపిణీ

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గంలోని పేద విశ్వబ్రాహ్మణులకు ఆది వారం విశ్వబ్రాహ్మణ ఆఫీసీయల్స్ అండ్ ప్రోఫెషనల్స్ (వోపా) ఆధ్వ ర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. మంథని పట్టణంలోని స్వర్ణకారసంఘం భవనంలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి ముఖ్యఅథితులగా పాల్గొని దుప్పట్లను పంపణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ పేద వారికి వోపా ద్వార దుప్పట్లలను పంపిణీ చేయటం సంతోష కరమనిఇలాంటి కార్యాక్రమాలతో అందరిని కలుపుకుని పోయే అవకాశం తఉంటుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వోపా గౌరవ అద్యక్షుడు తంగళ్లపల్లి మదూకర్, అధ్యక్షుడు కొమురోజు శ్రీనివాస్, స్వర్ణకార సంఘం అద్యక్షుడు మోదుపురం విజయ్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు వంగల తిరుమలేశ్, సంయుక్త కార్యదర్శి కనపర్తి సత్యనారాయణ, వోపా ప్రధానకార్యదర్శి ముల్కల రాజశేఖర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.దశరథం, సభ్యులు మూగల ప్రకాశ్, మూగల సత్యనారాయణ, దేవరకొండ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కన్యకాపరమేశ్వరి దేవాలయలలో వెండి గడప ప్రతిష్ట కార్యక్రమం

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆదివారం వైభవంగా వేదపండితుల సమక్షంలో వెండి గడప ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆర్యవైశ్యులు నిర్వహించారు. ఉదయం అమ్మవారి దేవాలయంలో ప్రతిష్టించే గడపతో పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి గడప ప్రతిష్టచేశారు. అమ్మవారి దేవాలయంలో వెండిగడప ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని కార్యక్రమ నిర్వాహకురాలు రేపాల ఉమాదేవి ఆధ్వర్యంలో దేవాలయాన్ని వివిధ రకాల పూలతో అందంగా ఆలంకరించారు. ఈ వెండి గడప ప్రతిష్ట కార్యక్రమానికి మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు కొమురవెల్లి విజయ్‌కుమార్, రేపాల రమేష్, కొమురవెల్లి రమేష్‌తో పాటు పట్టణంలోని ఆర్యవైశ్యసంఘం నాయకులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కన్యకాపరమేశ వ్రి అమ్మవారి దేవాలయానికి వెండిగడప ప్రతిష్టించే కార్యక్రమాన్నిముందుండి నడిపించి పూర్తిస్థాయిలో విజయవంతం చేసిన కార్యక్రమ నిర్వాహకురాలు రేపాల ఉమాదేవిని పలువురు అభినందించారు.

## మొదటిరోజు ప్రశాంతంగా గ్రూప్2 పరీక్ష

రామగిరి ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్ష మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి రోజు ప్రశాంతంగా ముగిసింది. ఉదయం జరిగిన పరీక్షలో 932 మంది అభ్యర్థులకు 492 మంది హాజరు కాగా 440 మంది గైర్హాజరయ్యారు. ముగ్గురు అభ్యర్థులు నిర్ణీత సమయానికి చేరుకోకపోవడంతో పరీక్షకు అనుమతించలేదు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలో 932 మందికి 489 మంది హాజరు కాగా 443 మంది గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఏడుగురు అంగవైకల్య అభ్యర్థులకు సహాయకులతో పరీక్ష వ్రాయించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంథని సిఐ రాజు, రామగిరి ఎస్సై చంద్రకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు భారి బందోబస్తు నిర్వహించారు.

# అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చడం కోసం కృషి చేయాలి

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త :



దేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ విప్ , ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రజల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివని, ఆయన ఆలోచన విధానంతోనే రిజర్వేషన్లు అమలవుతున్నాయని పేర్కొన్నారు. రిజర్వేషన్ల కారణంతోనే తాను ఎమ్మెల్యేగా గెలిచే అవకాశం లభించిందని అన్నారు. ఉన్నత ఆలోచనలతో పనిచేస్తే గొప్ప విజయాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సాయిని సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకుల్లో తనిఖీ లేవి

**- కానరాని,కనీస సౌకర్యాలు**

**- వాహన దారులకు తప్పని తిప్పలు**

ఎండపల్లి ప్రభాతవార్త:





మండలంలోని కొన్ని పెట్రోల్ బంకులలో వాహన దారులకు కనీస సౌకర్యాలు లేవని, అధికారులు తనిఖీలు లేక పోవడం వల్లనే నిర్వాహకులు వాహన దారులకు అందించాల్సి న సేవలు,గాలికి వదిలేస్తున్నారు,మండల పరిధి లోని అంబారీపేట కు చెందిన పెట్రోల్ బంకులో, ఇద్దరు వాహన దారులు , ద్వి చక్ర వాహనం పై,వచ్చి పెట్రోల్ పోయించుకొని, గాలి తక్కువగా ఉండి ,గాలి పెట్ట మని అక్కడి పని చేసే నిర్వాహకులను అడగగా, నిర్లక్ష్యంతో, గాలి యంత్రం కొద్ది రోజులుగా పని చేయడం లేదు అని సమాధానం చెప్పారు,సామాన్య ప్రజల సౌలభ్యం కోసం పెట్రోల్ బంకుల వద్ద ఉచితంగా తాగునీటి సదుపాయాన్ని కల్పించాలి. ఇందుకోసం పెట్రోల్ పంప్ డీలర్ ఆర్ఓ మెషిన్, వాటర్ కూలర్, వాటర్ కనెక్షన్‌ను ఏర్పాటు చేయాలి. ఏ పంపు లోనైనా తాగునీటి సౌకర్యాలు అందు బాటులో లేకపోతే, మీరు చమురు మార్కెటింగ్ సంస్థకు ఫిర్యాదు చేయవచ్చు. పెట్రోలియం సంస్థ పేరు, సంప్రదింపు నంబర్‌ను వ్రాసి పెట్రోల్ పంప్ యజమాని దానిని ప్రజలకు కనిపించేలా నోటీస్ బోర్డు ఏర్పాటు చేయాలి. దీని ద్వారా వినియోగ దారులకు పెట్రోల్ పంప్ యజమాని లేదా సంబంధిత సంస్థను సంప్రదించేందుకు అవకాశం లభిస్తుంది. ప్రతి పెట్రోల్ పంపు వద్ద.టైర్లలో గాలి నింపడానికి అన్ని పెట్రోల్ పంపుల వద్ద ఎయిర్ మెషీన్ తప్పనిసరి. ఇందుకోసం పెట్రోల్ పంప్, డీలర్ వాహనాల్లో గాలిని నింపడానికి ఎలక్ట్రానిక్ యంత్రాన్ని, గాలిని నింపడానికి ఒక వ్యక్తిని నియమిం చాల్సి న అవసరం ఉంది. పెట్రోల్ పంప్ యజమాని లేదా సిబ్బంది ఈ సర్వీస్ కోసం నియమించిన వ్యక్తి మిమ్మల్ని డబ్బు అడగటానికి వీల్లేదు. ఈ సదుపాయం ఉచితంగా ప్రజలకు అందించాలి. ఒకవేళ డబ్బు అడిగితే దానిపై సంబంధిత చమురు కంపెనీకి ఫిర్యాదు చేయవచ్చు. సర్వీస్ బుక్ కచ్చితంగా ఉండాలనే నిబంధన ఉంది ప్రతి పెట్రోల్ పంపులో ఫిర్యాదు బాక్స్ లేదా రిజిస్టర్ ఉంచాలి, ఇందులో వినియోగదారులు తమ ఫిర్యాదును నమోదు చేయవచ్చు. పెట్రోల్ బంకుల్లో వినియోగ దారులకు చట్టబద్ధంగా అందించాల్సి న సేవలను నిర్వాహకులు గాలికి వదిలేస్తున్నారు. నిబంధనల ప్రకారం కల్పించాల్సి న మౌలిక సదుపాయాల కు తిలోదకాలు ఇస్తున్నారు. పెట్రోల్‌బంకుల్లో ఇంధనాన్ని విక్రయించడమే కాదు, వినియోగ దారులకు వాటిల్లో కల్పించాల్సి న మౌలిక సదుపాయాలపై కేంద్ర ప్రభు త్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. కానీ అవి ఎక్కడా అమలు కావడం లేదు. తనిఖీ చేయాల్సి న అధికారులు పట్టించుకోవడం లేదు. పెట్రోల్ బంకుల నిర్వహణపై విధిగా తూనికలు, కొలతల శాఖ, పౌరసరఫరాల శాఖ అధికారులు పర్యవేక్షించాలి. బంకుల్లో ఇంధన విక్రయాలు పారదర్శకంగా సాగేందుకు నెలనెలా తనిఖీలు నిర్వహించాలి. బంకుల్లో కల్పించాల్సి న సౌక ర్యాలపై వినియోగదారులు నెత్తినోరు బాదు కుంటున్నా.. పట్టించుకోకపోవడం వెనుక పెద్ద తతంగమే సాగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. అధికారుల తీరుతోనే పెట్రో ల్ బంకు నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తు న్నాయన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పెట్రోల్ బంకుల్లో సాగుతున్న కనీస సౌకర్యాలు పై పూర్తి స్థాయిలో దృష్టి సారించి తాము మోసపోకుండా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# పలు కుటుంబాల పరామర్శ

ప్రభాతవార్త బీర్పూర్.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కేంద్రంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పర్యటనలో భాగంగా పలు కుటుంబాలను పరామర్శిం చారు. బీర్ పూర్ మండల కేంద్రంలో కాసం ఈశ్వరయ్య నివాసంలో దొంగలు పడి ఈశ్వరయ్యని గాయపరచి నగదు బంగారు ఆభరణాలు చోరీ చేయగా విషయం తెలుసుకున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు వారి నివాసంలో కలిసి జరిగిన సంఘటనని తెలుసుకొని పోలీస్ అధికారులతో మాట్లాడి సాధ్యం అయినంత తొందరలో కేసు అధిగమించి రికవరీ చేయాలని సూచించారు. అలాగే బీర్పూర్ మండల వార్త పాత్రికేయులు ఆడేపు వెంకటేష్ తండ్రి మల్లయ్య కి ఇటీవల ఓపెన్ హార్ట్ బైపాస్ సర్జరీ కావడంతో వారిని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు న్నారు. సొసైటీ డైరెక్టర్ చుక్క రమేష్ అనారోగ్యంతో ఉండగా వారి నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెరుపురి సుభాష్ యాదవ్, ఉపాధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జోగి రెడ్డి, మాజీ యూత్ అధ్యక్షులు మల్ రెడ్డి, ఉమ్మడి మండల ప్రచార అధ్యక్షులు గుడిసె జితేందర్ యాదవ్, మాజీ ఎంపీపీ మసర్తి రమేష్, మాజీ జెడ్పిటిసి ముక్క శంకర్, యూత్ అధ్యక్షులు అఖిల్ గౌడ్, నర్సింగరావు (బంటీ), సీనియర్ నాయకులు తిరుపతి, ప్రవీణ్, అభిలాష్ యాదవ్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన పాఠశాల హాస్టల్లో న్యూ కామన్ డైట్ మెనూ ప్రారంభం

ప్రభాతవార్త బీర్పూర్ :

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని గిరిజన ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న న్యూ కామన్ డైట్ మెనూ ను చిత్రవేని గూడెం పాఠశాలలో ఎంపీడీవో లచ్చాలు, మంగేళ ఆశ్రమ బాలికల పాఠశాలలో ఎమ్మార్వో ముంతాజ్ బుద్దిన్ చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎమ్మార్వో మాట్లాడుతూ పిల్లలకు బలమైన పౌష్టికాహారం అందించాలని ఉద్దేశంతో రాష్ట్రంలోని అన్ని పాఠశాలలతో సమానంగా నూతన మెనూ తో విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందించడానికి న్యూ కామన్ డైట్ మెనూ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమం ప్రారంభానికి ముందుగా పాఠశాల హాస్టల్లో విద్యార్థుల గదులను తనిఖీ చేసి వంట శాల స్టోరేజ్ రూములను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల తో వారి మౌలిక సదుపాయాల గురించి ముచ్చటించి కల్చరల్ ఆక్టివిటీస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు చాలా ఆనందంతో పాఠశాలలో హాస్టల్లో విద్యార్థుల్లో కల్పిస్తున్న వస్తువుల గురించి మాట్లాడుతూ విద్యార్థులకు ఇంత మంచి ఆహారం ఇంత మంచి హాస్టల్ వసతి కల్పిస్తూ తల్లితండ్రుల కంటే ఎంతో బాగా చూసుకుంటున్న ఉపాధ్యాయులకు రుణపడి ఉంటామని తమ పిల్లలు హాస్టల్లో ఉన్నప్పటికీ తమ ఇంట్లో ఉన్నట్లే ఆనందంతో గెంతుతు తమ వద్దకు రావడం హాస్టల్లో ఇంటి వాతావరణాన్ని తలపిస్తుందని ఇంతటి మంచి వసతులు కల్పించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు అంటూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్రవేణి గూడెం, మంగేళ కార్యదర్శులు ఆదిత్య, రవి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు మాలతి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పిల్లలకు ఎదుగుదలకు కామన్ డైట్

గొల్లపల్లి ప్రభాతవార్త :

విద్యార్థిని ల శారీరక, మానసిక ఎదుగుదలకు కామన్ డైట్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంపీ ఓ సురేష్ రెడ్డి అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పెగడపల్లి బాలికల ఎం జె పి గురుకుల పాఠశాల లో ఎంపీఓ సురేష్ రెడ్డి శనివారం డైట్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినిలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు వీలుగా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమం ప్రారంభించిందని అట్టి సదుపాయాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్,డీసీవో చెరుకు సుస్మిత, ఉపాధ్యాయురాళ్ళు, విద్యార్థినిలు వారి తల్లీ తండ్రులు పాల్గొన్నారు.

# విజ్ఞాన విహార యాత్రలో గుల్ల కోట విద్యార్థులు

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని గుల్లకోట ప్రాథమిక పాఠశాల విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో విజ్ఞాన, విహార యాత్రలో భాగంగా, కాళేశ్వరం, రామప్ప ,లక్నవరం సందర్శనకై తీసుకు వెళ్లడం జరిగింది . కాలేశ్వర ముక్తేశ్వర ఆలయ ప్రాశస్త్యాన్ని, కాకతీయ రాజుల కళ వైభవాన్ని, రామప్ప శిల్పి అద్భుత పనితీరును లక్నవరం చెరువు తీగల వంతెన అందాలను చెరువుల వల్ల సాగు తాగునీట కొరకు కాకతీయుల గొలుసు కట్టు చెరువుల నిర్మాణ విధానాన్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి మాలతి ప్రశాంత్ నరేష్ కుమార్ కృష్ణారెడ్డి, శిరీష విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సెంటినరీ కాలని జనరల్ బాడీ సమావేశం

రామగిరి ప్రభాతవార్త:

లయన్స్ క్లబ్ సెంటినరీ కాలని అధ్యక్షులు మోలుమూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్పెషల్ జనరల్ బాడీ సమావేశం ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు, డిస్టిక్ సెక్రెటరీ శ్రీనివాస్ రావు, డిస్టిక్ చైర్ పర్సన్ రాజేందర్, రీజినల్ జోనల్ చైర్ పర్సన్ సంపత్ రావు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ ఈ సంవత్సరంలో చేసిన కార్యక్రమాల గురించి వివరించారు .అనంతరం ముఖ్యఅతిథి డిస్ట్రిక్ట్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతి గ్రామంలో కంటి పరీక్షలు,డయాబెటిస్ పరీక్షలు నిర్వహించి పేదలకు సహాయం చేయాలని తెలిపారు. సెంటినరీ కాలనీ లయన్స్ క్లబ్ కి అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని ,భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ ముందంజలో ఉండాలని కోరుతూ భవిష్యత్తులో చేయవలసిన కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు ను శాలువాతో సన్మానం చేసి జ్ఞాపకను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీడీఎస్ చంద్ర ప్రకాష్, లయన్స్ క్లబ్ డైరెక్టర్ ,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, డైరెక్టర్స్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్, అసం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర సదస్సు కరపత్ర ఆవిష్కరణ ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని టౌన్ హాల్లో ఆవిష్కరించారు. ఈనెల 21న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టఫ్ అధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆత్మ గౌరవ రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరుగుతుందనీ కళాకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి అర్హులైన కళాకారులకు 25 వేల పెన్షన్ కల్పించాలని సాంస్కృతిక సారథిలో 1000 ఉద్యోగాలు పెంచాలని మరియు ఇందిరమ్మ ఇండ్లలో 10 వాటా ఉద్యమ కళాకారులకు ఇవ్వాలని మరియు ప్రభుత్వ గుర్తింపు కార్డు అందజేయాలని ఐదు డిమాండ్లతో ఈ యొక్క రాష్ట్ర సదస్సును నిర్వహించుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమములో జగిత్యాల జిల్లా ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు జవ్వాజి శంకర్. ఉద్యమకళాకారులు జిల్లా అధ్యక్షులు గంగాధర్ నాయక్, ప్రధాన కార్యదర్శి మల్యాల సతీష్ కుమార్, కోశాధికారి కండ్లే అంజన్న, ఉపాధ్యక్షులు సంగేపు బాపు, సాంస్కృతిక కార్యదర్శి ఈదునూరి రమేష్, సైదల గంగజల, బొల్లి రాజు యాదవ్, సబ్బు జగన్, ఒరుగంటి రాకేష్, అరికెళ్ల చందు, అదినేని రజనీకాంత్, తదితర కళాకారులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయుని సేవలో దుద్దిళ్ల సోదరులు





**- ప్రజల సుఖసంతోషాలకోసం ప్రత్యేక పూజలు**

**మంథని - ప్రభాతవార్త:** దతా త్రేయస్వామిని ఇలవేల్పుగా బావిస్తూ దత్తాత్రేయ నవరాత్రుల్లో పూర్తిగా నియమనిష్టలతో ఉంటూ భగవంతున్ని ఆరాదిస్తూ అందరు సుఖసంతోషాలతో ఉండాలని పూజలు నిర్వహిస్తూ దత్తుని సేవలో దుద్దిళ్ల సోదరులు ఉండటం విశేషం. ప్రతి సంవత్స రం శ్రీదత్తాత్రేయ స్వామి నవరాత్రి ఉత్స వాలు ప్రారంభం అయిన నాటి నుండి దుద్దిళ్ల కుటుంబానికి ఇల వేల్పుగాఉన్న శ్రీ దత్తాత్రేయ స్వామిని ఆరాదిస్తూ దివంగత నాయకుడు ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు అనేక దైవకార్యక్రమాలు తనిర్వహించారు. దత్త నవరాత్రుల్లో మంథని పట్టణంలోని శ్రీదత్తాత్రేయస్వామి దేవాలయాన్ని సందర్శిస్తూ స్వామివారిని పూజించే వారు. ఎన్ని కార్యక్రమాలు ఉన్నను ఆనాడు శ్రీపాదరావు దత్తుని సేవలో నిమగ్నమైనాడు. అదేవిధంగా ఆయన తనయలు రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీదర్‌బాబు, శ్రీనుబాబు ఇద్దరు తండ్రికి తగ్గ తనయులుగా ఉంటూ దత్తాత్రేయుని సేవలలో ఉంటున్నారు. తమ ఇలవేల్పుగా ఉన్న శ్రీదత్తాత్రేయస్వామి దేవాలయాన్ని వారి స్వంత గ్రామమైన ధన్వాడలో వారి స్వంత స్థలంలో శ్రీదత్తాత్రేయస్వామి దేవాలయాన్ని అత్యంత భక్తిశ్రద్ధ లతో నిర్మించారు. ఈ దేవాలయంలో నిత్యం పూజలు భజనలు నిర్వహిస్తారు. దత్త నవరాత్రుల్లో దన్వాడలోని శ్రీదత్తాత్రేయస్వామి దేవాలయంలో తొమ్మిదిరోజుల పాటు ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహిస్తారు. ఈ దేవాలయంలో ఐటీ మంత్రి శ్రీదర్‌బాబు దంపతులు, అతని సోదరుడు శ్రీనుబాబు దంపతులు ప్రత్యేకంగా దత్తహోమాన్ని నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో వారి మాతృమూర్తి దివంగత స్పీకర్ శ్రీపాదరావు సతీమణి జయమ్మ కూడ భగవంతుని సేవలో పాల్గొన్నారు. దుద్దిళ్ల సోదరులు దత్తనవరాత్రుల్లో అత్యంత భక్తిశ్రద్దలతో నియమ నిష్టలతో ఉంటూ స్వామివారి సేవలోపాలొ ్ంటూ ఈ ప్రాంత ప్రజలుసుఖసంతోషాలతో ఉంటూ పాడిపంటలతో తులతూగే ఉండేవిధంగా ఉండాలని వారు పూజలు చేయటం విశేషం. దన్వాడలోని శ్రీదత్తాత్రేయ దేవాలయంతో పాటు మంథనిలోని శ్రీదత్తాత్రేయ దేవాలయాన్ని వారు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

## పకడ్బందీగా జరుగుతున్న గ్రూప్2 పరీక్షలు

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ - బందోబస్తు మధ్య గ్రూప్ 2 ప్రశ్నాపత్రాలు తరలింపు**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రూప్2 పరీక్షలు పకడ్బందీగా జరుగుతున్నాయని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. ఆదివారం ఉదయం తాడూరు పోలీస్ హెడ్ క్వార్టర్ వద్దగల స్ట్రాంగ్ రూమ్ నుంచి గ్రూప్ 2 పరీక్షల ప్రశ్నాపత్రాల తరలింపు ప్రక్రియను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, అదనపు ఎస్పీ చంద్రయ్య తో కలిసి పరిశీలించారు. అనంతరం తంగాలపల్లి మండలంలోని తాడూరు గ్రామం లో సరస్వతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, సిరిసిల్లలోని గీతా నగర్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలలో జరుగుతున్న గ్రూప్ 2 పరీక్షలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రూప్ 2 పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని, పోలీసు బందోబస్తు నడుమ స్ట్రాంగ్ రూమ్ నుంచి ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించామని అన్నారు. పరీక్ష కేంద్రంలో గ్రూప్ 2 పరీక్షలు సజావుగా జరుగుతున్నాయని, ఎక్కడ ఎటువంటి సమస్య రాలేదని, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నియమాలను పాటిస్తూ పకడ్బందీగా గ్రూప్ 2 పరీక్షలను రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహిస్తు న్నామని అన్నారు. ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ వెంట సిరిసిల్ల ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.



# పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**- గ్రూప్ 2 పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించిన సిపి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** గ్రూప్ 2 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం పెద్దపల్లి జోన్ పరిధిలోని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాల జోన్ పరిధిలోని మంచిర్యాలలో గల ఆర్‌బిహెచ్‌వి, ఎస్ఆర్ఆర్ జూనియర్ కళాశాల, వేంపల్లి తదితర గ్రూప్ 2పరీక్ష కేంద్రాలను సిపి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్ల గురించి, పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూంనకు తరలింపు గురించి పోలీసు అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. కమిషనరేట్ పరిధిలో 66 పరీక్ష కేంద్రాల వద్ద 15 రూట్స్‌లలో 411 మంది సిబ్బంది, అధికారులతో ప్రతి పరీక్ష కేంద్రం వద్ద, రూట్స్‌లలో, పరీక్ష ముందు ప్రశ్నా పత్రాలు తీసుకుపోవడం, అనంతరం జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూంలకు తరలింపునకు ఆర్మ్‌డ్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి భాస్కర్, గ్రూప్ 2 ఎగ్జామ్ పోలీస్ నోడల్ అధికారి అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, మంచిర్యాల ఏసిపి ఆర్.ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి నర్సింహులు, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ 2 రవీందర్, మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రావు, లక్షెటిపేట్ సిఐ నరేందర్, మహిళా పోలీస్ ఇన్‌స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, హాజీపూర్ ఎస్ఐ సురేష్ తదితరులున్నారు.



## 'చెట్లతో చెలిమి' పుస్తక ఆవిష్కరణ

**- డాక్టర్ కందేపి రాణి ప్రసాద్ 50వ పుస్తకం**






**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** బాల సాహితివేత్త, రచయిత్రి డాక్టర్ కందేపి రాణి ప్రసాద్ రచించిన చెట్లతో చెలిమి పుస్తకాన్ని ఆవిష్కరించారు. బాల సాహిత్యంలో పలు కొత్త ప్రయోగాలు చేసి అనేక వేల బొమ్మలు తయారు చేసిన అర్ధశత గ్రంథకర్త డాక్టర్ రాణి ప్రసాద్ పుస్తకాన్ని నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం ఆద్వర్యంలో సాహితివేత్తల మధ్య ఆవిష్కరించారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన ప్రముఖ సాహితివేత్త రాణి ప్రసాద్ పుస్తకాన్ని డ్వామా విజిలెన్స్ ఆఫీసర్ పాకల సంధ్యరాణి, నాగభైరవ ఆది నారాయణలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసం గౌరవ అద్యక్షురాలు తేళ్ళ అరుణ మాట్లాడుతూ చెట్లతో చెలిమి పుస్తకం కవులందరి మద్య చెలిమిని కూర్చిందన్నారు. సంద్యారాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఇది చేరాల్సి న పుస్తకమని చెట్లు కొట్టేసి నగరాలు వెలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పుస్తకంలో అరుదైన చెట్ల విషయ వివరణ ఉందన్నారు. విద్యార్థులకు బాగా ఉపయోగపడే పుస్తకమని డాక్టర్ రాణి ప్రసాద్ తొలి పుస్తకం 1999లో వెలువడితే 50వ పుస్తకం ఇపుడు వచ్చిందన్నారు. కేవలం 25 సంవత్స రాల్లో 50 పుస్తకాల రచన, ఐదే వేల బొమ్మలు, పదిహేను వందల చార్టులు చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో నూనె అంకమ్మ, ప్రసాద్‌బాబు, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 9642 కేసులు పరిష్కారం

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 9642 కేసులు పరిష్కారం అయ్యాయని సిపి ఎం.శ్రీనివాస్ తెలిపారు. కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో ఉన్న వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన ఇన్వెస్టిగేషన్, కోర్టు విచారణలో ఉన్న ఐపిసి కేసులు 784, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఎంవి యాక్ట్ కేసులు, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కేసులు 3045, డిజాస్టర్ మెనేజ్‌మెంట్ యాక్ట్ కేసులు 428, ఈ పెట్టి కేసులు, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి, తదితర పెట్టి కేసులు 5385, మొత్తం 9642 పరిష్కారం అయ్యాయని, 82 సైబర్ క్రైమ్ కేసులలో బాధితులకు 8,58,716 రూపాయలు తిరిగి అప్పగించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ కమిషనరేట్ పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుంచి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజమార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వరం న్యాయం జరుగుతుందని, ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందుకు టార్గెట్ మించి కేసులు పరిష్కరించబడ్డాయని తెలిపారు. కేసుల పరిష్కారానికి కృషి చేసి రాష్ట్రంలో మంచి స్థానంలో నిలిచినందుకు రామగుండం కమిషనరేట్ అధికారులను, సిబ్బందిని సిపి అభినందించారు. త్వరలో కోర్టు సిబ్బందికి, ప్రతి రోజూ మానిటరింగ్ చేసిన అధికారులకు రివార్డ్స్ అందజేస్తామని తెలిపారు. కమిషనరేట్‌లో వివిధ సమావేశాలు ఏర్పాటు చేస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన రెండు జోన్‌ల ప్రధాన న్యాయమూర్తులకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పోలీసు శాఖ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి రోజూ శాంతి భద్రతల సమస్యలను పర్యవేక్షిస్తూ అదేవిధంగా కోర్టు డ్యూటీ విధులను పర్యవేక్షిస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన అధికారులు, సిబ్బందిని సిపి ప్రత్యేకంగా అభినందించారు.

## కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ

# గ్రూప్2 పరీక్షలు ప్రారంభం

**పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ సత్యప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** కె చంద్రశేఖరరావు రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్2బి పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి. జిల్లాలోని కోరుట్లలో అరుణోదయ కాలేజ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పాటు జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ కాలేజ్ , జేఎన్టీయూ కళాశాలను ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ బి,సత్య ప్రసాద్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆదివారం ఉదయం సెషన్ లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 10,907 మంది అభ్యర్థులకు గాను, 5274 మంది హాజరు కాగా, 5633 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.






# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### కాంగ్రెస్ ప్రభుత్వం లో మున్సిపాలిటీల అభివృద్ధి

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం లో మున్సిపాలిటీల అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు జగిత్యాల పట్టణ 2వ వార్డులో 15 లక్షలతో ఆదివారం సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు,మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ..కోటి కి పైగా నిదులు 2 వ వార్డు కి కేటాయించి అభివృద్ధి చేయటం జరిగింది.జగిత్యాల అభివృద్ధి కి 100 కోట్ల కు ప్రతి పాదనలు పంపాము,ముఖ్యమంత్రి  నిధుల మంజూరుకు హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం తో ఉండి టి యు ఎఫ్ ఐ డి సి ,మున్సిపల్ నిదులు 10 కోట్ల వరకు బకాయి బిల్లులు మంజూరు చేశాం.20 కోట్ల పనులకు పనులు ప్రారంభం కానున్నాయి.డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కోసం కాంట్రాక్టర్ రాని పరిస్థితి.డబల్ బెడ్ రూం ఇండ్ల శంకుస్తాపన తర్వాత  2.5 సంవత్సరాల తర్వాత మళ్ళీ పనులు ప్రారంభించి పూర్తి చేశాం.త్వరలోనే లబ్ధిదారులకు అందజేస్తాం.కాంగ్రెస్ ప్రభుత్వం లో  తడబల్ బెడ్ రూం ఇండ్ల మోలిక సదుపాయాలు కోసం 34 కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగింది.2వ వార్డు లో 82 మందికి డబల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేయటం జరిగింది.అసత్య మాటలు నమ్మి మోసపోవద్దు.నూతన ఇండ్ల నిర్మాణం చేపట్టే వారు సెట్ బ్యాక్ తీసుకొని నిర్మాణం చేపట్టాలి. భవిష్యత్ కి ఆదర్శంగా నిలవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,స్థానిక కౌన్సిలర్ బద్దం లత జగన్, సీనియర్ నాయకులు పురుషోత్తం రావు ,దయాల శంకర్,బాలే శంకర్,రాజు కుమార్,గిరి, ప్రబాత్,శరత్ రావు,కౌన్సిలర్ లు చుక్క నవీన్,పంబాల రాం కుమార్, ఎ ఈ శరన్, కౌన్సిలర్ లు,యూత్ నాయకులు,మహిళలు,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థి అస్వస్థత పై ప్రిన్సిపాల్ బాధ్యత వహించాలి

*రాజపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

రాజపేటలోని గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ అధికార కాంగ్రెస్ పార్టీ తొత్తుగా వ్యవహరిస్తూ, విద్యార్థుల గురుకుల సమస్యలు తెలుసుకునేందుకు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ నేతలను అడ్డుకొని గేటుకు తాళం వేయడం ఎంతవరకు న్యాయమని, కామన్ డైట్ ప్రారంభం సమయంలో విద్యార్థి అస్వస్థతకు బాధ్యత వహించాలని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. రాజాపేట మండల కేంద్రంలో మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ కామన్ డైట్ ప్రారంభించిన సందర్భంగా శనివారం రోజున రాజపేట సాంఘిక సంక్షేమ హాస్టల్లో సమీకృత భోజనాల పేరిట చేసిన కార్యక్రమంలో అతిథులు వస్తున్న సందర్భంగా అతిధుల పైన పెట్టిన దృష్టి విద్యార్థుల పైన పెట్టకపోవడంతో, హంగు ఆర్భాటాలకు పోయి పిల్లలకు సరైన సమయంలో భోజనం ఏర్పాటు చేయకుండా ప్రభుత్వ పెద్దల మన్ననలను పొందడానికి పిల్లల కడుపు మార్చారన్నారు. ఈ సందర్భంగా ఒక విద్యార్థి సరైన సమయానికి భోజనం లేక స్పృహ తప్పి పడిపోవడం జరిగిందన్నారు. ఇది చాలా దుర్మార్గమని దీనికి ప్రిన్సిపాల్  సమాధానం చెప్పాలన్నారు . టిఆర్ఎస్ పార్టీ గురుకులాల బాట మొదలుపెట్టడంతో అప్రమత్తమై ఎక్కడ లోపాలు బయట పడతాయనని సందర్శనలకు వచ్చిన టిఆర్ఎస్ నాయకులను గేట్లకు తాళాలు వేసి బయట నుండి పంపించిన రాజపేట ప్రిన్సిపాల్ అధికార పార్టీ తొత్తుగా ప్రవర్తించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు విద్యను బోధించడంలో దృష్టి పెట్టాలి కానీ.... సమస్యలను తీర్చడానికి వచ్చిన నాయకులను లోనికి రానివ్వకుండా అడ్డుపడడం సరైనది కాదని ఇప్పటికైనా  పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే గురుకులాలకు మహర్దశ చేరుకుందన్నారు.

.

# బడుగు,బలహీన వర్గాలకు అండగా మల్లన్న టీం

### పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండవేన స్వామి

జూలపల్లి,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని పేద, బడుగు,బలహీన వర్గాలకు అండగా తీన్మార్ మల్లన్న టీం ఉంటుందని పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండవేన స్వామి అన్నారు.జూలపల్లి మండల కేంద్రంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజున నిర్వహించిన సమావేశంలో స్వామి పాల్గొని మాట్లాడుతూ, తీన్మార్ మల్లన్న ఆశయాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.అనంతరం జూలపల్లి మండల అధ్యక్షుడిగా గోస్కుల రాజేంద్రప్రసాద్,జూలపల్లి మండల ఉపాధ్యక్షుడిగా కటకం శ్రీకాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కాసిపేట ఉదయ్,జిల్లా నాయకులు గంగారాం,పెద్దపల్లి నియోజకవర్గం అధ్యక్షులు సల్ల సాయి కృష్ణ,గోదావరిఖని పట్టణ అధ్యక్షులు కంది కట్ల రమేష్ బాబు,దండే వెంకటేశ్వర్లు, పసునుంటి శ్రీనివాస్,కొప్పుల మహేష్,గుమ్మడి శంకరయ్య, గాండ్ల హరీష్,గోస్కుల నవీన్, సూర్యనారాయణ,ఆవుల సంతు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ వెనుకబాటు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త,,:

పదేళ్ల బి అర్ ఎస్ పాలనలోతెలంగాణ ఎంతో వెనుకబడిపోయిందని సంవత్సర కాంగ్రెస్ పాలన లో తెలంగాణ ముందడుగులో ఉందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో ఆదివారం సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పట్టణ అధ్యక్షుడు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్స్ మాజీ కౌన్సిలర్స్ మాజీ ఎంపీపీలు సర్పంచులు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు యూత్ కాంగ్రెస్ నాయకులు సీఎం సహాయ నిధి చెక్కుల లబ్ధిదారులు వివిధ హోదాలో ఉన్న నాయకులుజగిత్యాల నియోజకవర్గం లోని జగిత్యాల పట్టణ జగిత్యాల అర్బన్ రూరల్ సారంగపూర్ బీర్పూర్ రాయికల్ మండలాల 285 చెక్కులు 2 కోట్ల 78 లక్షల 10 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఇందిరా భవన్ లో మాజీ ఎంపీ పీసీసీ ప్రచార కమిటీ చేర్మెన్ మధుయాష్కీ గారి జన్మదిన ఘనంగా వేడుకలు మరియు జరిపారుఅలాగే బీర్పూర్  మండల యూత్ నాయకులు అఖిల్ జన్మదిన వేడుకలు జరిపారుపట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి 10 సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉందిగత సంవత్సర క్రితం కాంగ్రెస్ పార్టీ ఏర్పడి రేవంత్ రెడ్డి  ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారుతదుపరి విద్య వైద్యం చదువు ఆరోగ్యానికి సంబంధించిన వైద్యం పేదలకు భారం అవుతుందని ప్రభుత్వ పరంగా సౌకర్యం కల్పించాలన్న భావనతో యంగ్ ఇండియా ఇంటిగ్రేడేడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేబడుతుందిఅదేవిధంగా ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేశారుతెలంగాణ ఏర్పడిన తదుపరి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడం 90 శాతం ఆరోగ్య సమస్యలు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందవచ్చు ప్రతి ఒక్క నిరుపేద ఆరోగ్యశ్రీ పథకాన్ని వినియోగించుకోవాలి అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి  సూచించారుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసిందిదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందితెలంగాణ ప్రభుత్వం నిరుపేదల దృష్టిలో పెట్టుకొని 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తుంది500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ 2 లక్షల రూపాయల వరకు రైతులకు రుణమాఫీ చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారుసంక్రాంతికి రైతులు అందరికి రైతు బంధు ప్రభుత్వం వేస్తుంది అని తెలిపారునిధులు సమకూర్పులో కొంత జాప్యం అవుతుంది అని అన్నారుఅయిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారుత్వరలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం అమలు చేస్తుంది దానికి వేరిఫికేషన్ ప్రక్రియ మొదలు అయిందినిరుపేద వర్గాలకు ఇల్లు లేని పేద ప్రజలకు  లబ్ధిచేకూరే విదంగా యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలి నా రాజకీయ ప్రస్థానంలో నేను మొదటి సారి ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత నియోజకవర్గంలో చాలా గ్రామాలలో కరెంట్ లేదు తదుపరి కాలంలో ప్రతి గ్రామానికి ప్రతి వార్డులో కరెంట్ తెప్పించిన రోడ్ల నిర్మాణాలు కాలేజీలు యూనివర్సిటీలు తీసుకువచ్చాను రాబోయే కాలంలో కూడా ప్రజా సేవ చేస్తా ఎవరికి అయిన అనారోగ్యంతో బాధపడుతున్న వారు నాదృష్టికి తీసుకు వస్తే ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్యం చూపిస్తానని అన్నారు

# ఉచిత కంటి ఆపరేషన్లు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గనికి  చెందిన నిరుపేదలు 16మంది కి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి,ఉచిత కంటి అద్దాలు, మందులు పంపిణి చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్  ఈ కార్యక్రమంలో డా.విజయ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టీవీ సూర్యం, పిఎసిఎస్ చైర్మన్ మల్లారెడ్డి, నాయకులు అయిల్నేని సురేందర్రావు,మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, పురిపాటి రాజిరెడ్డి, చంద్ర రెడ్డి, సత్తి రెడ్డి, కౌన్సిలర్ అల్లే గంగసాగర్ ,దాసరి ప్రవీణ్, ప్రభాత్ సింగ్ ఠాగూర్ ,కత్రోజ్ గిరి, కూతురు శేఖర్ ,చిట్ల మనోహర్, ఏనుగుల రాజు, నాయకులు ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

హసన్ పర్తి, డిసెంబర్ 15, ప్రభాతవార్త.

మతోన్మాద శక్తుల నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య పిలుపునిచ్చారు. సిపిఎం హనుమకొండ జిల్లా 2వ మహాసభలకు రెండో రోజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్పు వేయడం కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని, ఆ ప్రయత్నాలను ప్రజలు అడ్డుకోవాలని కోరారు. ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని పార్లమెంటులో బిల్లును ప్రవేశ పెట్టడం కోసం బిజెపి ప్రయత్నం చేస్తుందని దీన్ని వ్యతిరేకించాలని ఆయన యావత్ ప్రజానీకానికి పిలుపునిచ్చాడు. దేశంలో గడిచిన 10 సంవత్సరాల కాలంలో మైనార్టీల మీద పెద్ద ఎత్తున దాడులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నాడు .తినే తిండి కట్టే బట్ట కూడా తను చెప్పిన విధంగానే ఉండాలని మతోన్మాద శక్తులు దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కట్టబెడుతూ, ప్రజాసంపదను లూటీ చేస్తున్నారని ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం సిపిఎం పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తుందని ,ప్రజలు కూడా ఆ రకంగా తిరుగుబాటు చేయాలని ఆయన కోరాడు. పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాల సవరణ చేసి, కనీస వేతనాలు ,పని భద్రతా లేకుండా చేస్తున్నాడని నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు చట్టాలని వెనక్కి తీసుకుంటామని దేశ ప్రజల సాక్షిగా చెప్పిన ప్రధానమంత్రిని వాటిని తిరిగి అమలు చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారని ,రైతులకు గిట్టుబాటు ధర, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని నాగయ్య డిమాండ్ చేశారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా నాయకులు గాదె ప్రభాకర్ రెడ్డి ,సారంపల్లి వాసుదేవ రెడ్డి, బోట్ల చక్రపాణి ,రాగుల రమేష్, గుమ్మడి రాజుల రాములు ,యం చుక్కయ్య, వాంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, పుల్ల అశోక్ ఎల్ దీప సుచందర్ ,డి తిరుపతి లతో పాటు అనేకమంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# కమిటీని ఏర్పాటు చేయాలి

*డిసెంబర్ 15, ప్రభాతవార్త బాలసముద్రం :*

వర్ధన్నపేట, వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ నియోజక వర్గాల ఉద్యమకారుల ముఖ్యులతో  డిశంబర్ 15 ఆదివారం రోజున హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో  తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశనికి రాష్ట్ర ఛైర్మెన్ గోధుమల కుమార స్వామి హాజరై ఉద్యమకారులను ఉద్దేశించి రానున్న రోజులలో ఉద్యమం బలోపేతం  చేయాలని ఉద్యమ్మకారుల అందరిని వేదికలో చేర్చుకోవాలని మాట్లాడుతు ఈ శీతాకాల అసెంబ్లీ సమావేశలలో ఉద్యమకారులను గుర్తించడానికి ఉద్యమసంఘాలతో కమిటీని ఏర్పాటు చేసి ఉద్యమకారుల కోసం ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేయాలని ఉద్యమకారుల కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు కొరకు ప్రభుత్వం  చోరువ తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞపి చేశారు.   తెలంగాణ రాష్టం కోసం సర్వస్వము కోల్పోయిన ఉద్యమకారులను పక్కకుపెట్టి గత ప్రభుత్వంలో లబ్ది పొందిన వారికి ఉద్యమ అవార్డులు ప్రకటించడం శోచనీయమని,  మరో సారి ప్రకటించిన అవార్డుల పై పునరాలోచించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని సమావేశనికి హాజరైన ఉద్యమకారులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.  ఈ సమావేశం లో ఆకాంక్ష వేదిక నాయకులు అంకుశవాలి, నవరత్న ఆనంద్, గోపనబోయిన రాజు, యాదగిరి, ఎమ్ డి గౌస్, యాసిన్, హాజీ, ఏస్ కె బాబు, హైమద్, కుర్షిద్, ఇసుకుమార్, హరి సింగ్, కృష్ణ, బాబు మొదలగు వారు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామికిమహాపడిపూజ

*పర్వతగిరి, డిసెంబర్, ప్రభాతవార్త*

పర్వతగిరి మండల కేంద్రం రామాలయం ఆవరణం యందు గురుస్వాములు ఆధ్వర్యంలో దాతల సహాయంతో గ్రామహాపడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.